తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : దర్శం నారాయణ
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
15 ఏప్రిల్ 2025
సంపుటి : 288
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



# ధరణి స్థానంలో భూభారతి

## కొత్త పోర్టల్ ప్రారంభించిన సీఎం రేవంత్




- ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో అమలు
- జూన్ 2 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి
- సాంకేతిక సమస్యలు రాకుండా అధ్యయనం
- ధరణి ఓ పీడకల లాంటిదని సీఎం విమర్శలు

**హైదరాబాద్, తరంగాలు**

ధరణికి చెల్లుచీటీ పలికిన ప్రభుత్వం భూభారతి తసుకొచ్చింది. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శిల్పకళా వేదికగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'భూభారతి' పోర్టల్ ప్రారంభమైంది. తొలుత ఈ కార్యక్రమాన్ని మూడు -మిగతా 2 లో



## పర్యావరణ విధ్వంసం లో కాంగ్రెస్ బిజీ

- మేం రక్షణకు పాటు పడుతుంటే...వారు ధ్వంసం చేస్తున్నారు
- హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు
- అంబేద్కర్‌ను కాంగ్రెస్ అడుగడుగునా అవమానించింది
- వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్
- హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోడీ

**చండీఘడ్, తరంగాలు**

అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని -మిగతా 2 లో



## గతంలో గోవులకు కనీసం పరిశుభ్ర దాణా ఇవ్వలేదు

పాడైన మందులను ఇచ్చి గోవుల ఆరోగ్యం దెబ్బతీసారు
భూమనకరుణాకర్ ఆరోపణల్లో వాస్తవం లేదు
టీటీడీ ఇవో శ్యామలరావు వివరణ

**తిరుపతి -తరంగాలు**

టీటీడీ గోశాలలో గోవులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని టీటీడి ఈవో జె శ్యామల రావు తెలిపారు. గత పాలనలో జరిగిన అవకతవకలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టీటీడీలో ఒక్కొక్కటి సరిదిద్దుకుంటూ వస్తున్నామని సోమవారం టీటీడి పరిపాలనా భవనంలో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు. అప్పట్లో అధికారుల నిర్లక్ష్యం మూలంగా రెండు సార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు -మిగతా 2 లో



## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

- వర్గీకరణ అమలు చేస్తు ఉత్తర్వులు
- ఎన్నో ఏళ్ల పోరాటానికి చట్టబద్ధత వచ్చింది
- మంత్రులతో కలసి ఉత్తర్వులు ఇచ్చిన సీఎం రేవంత్

**హైదరాబాద్,**

తెలంగాణ ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుందని ప్రభుత్వం పేర్కొంది.. -మిగతా 2 లో

## అంబేద్కర్ చూపిన మార్గంలోనే తెలంగాణ సాకారం




- పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేద్కర్
- ఆయన ఆలోచనా విధానాలే దేశానికి శ్రీరామరక్ష
- దళితులకు అభయహస్తం ఎప్పుడిస్తారో చెప్పాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

**హైదరాబాద్, తరంగాలు**

కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడించారు. ఆయన వల్లనే తెలంగాణ కల సాకారమయ్యిందని అన్నారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనను -మిగతా 2 లో



## తెలంగాణలో ఇది చారిత్రాత్మక రోజు

భూభారతి ప్రారంభంపై డిప్యూటి సీఎం భట్టి

**హైదరాబాద్ తరంగాలు**

: అంబేడ్కర్ జయంతి ఏప్రిల్ 14 తెలంగాణకు చారిత్రాత్మకమైన రోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. భూభూరతి పోర్టల్ ప్రారంభోత్సవంలో మాట్లాడిన భట్టి.. బాబా సాహెబ్ ఆలోచనలకు అనుగుణంగా భూభారతి తెచ్చామన్నారు. సామాన్య రైతులకు అర్తమయ్యేలా భూభారతి తీసుకొచ్చామన్నారు. గత బీఆర్ఎస్ సర్కార్ 24 లక్షల ఎకరాల హక్కులను కాలరాసిందని ఆరోపించారు భట్టి. ధరణి రైతుల పాలిటి శాపంగా మారింది. రైతుల ఆత్మగౌరవాన్ని ధరణితో తాకట్టు- పెట్టారు. ధరణి సమస్యలను -మిగతా 2 లో

## దొరలకు,భూస్వాములకు అనుకూలంగా ధరణి



అందుకే దానిని బంగాళాఖాతంలో విసరేసాం
ఇచ్చిన హామీ మేరకు భూభారతి పోర్టల్ తెచ్చాం
అన్ని రాష్ట్రాల్లో చట్టాలను అధ్యయనం చేసి రూపొందించాం
రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

**హైదరాబాద్, తరంగాలు**

గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతులకు ప్రయోజనకరంగా లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దొరలకు, భూస్వాములకు అనుకూలంగా ధరణి పోర్టల్‌ను రూపొందించారని విమర్శించారు. 'భూ భారతి' పోర్టల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రైతులకు కంటి మీద నిద్రలేకుండా చేసే -మిగతా 2 లో



## నేడు ఏపీ కేబినేట్ భేటీ

- అమరావతి తదితర పనులపై చర్చించే ఛాన్స్

**అమరావతి, తరంగాలు**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రి మండలి మరోసారి సమావేశం కానుంది. మంగళవారం ఉదయం 11 గంటలకు సచివాలయంలో ఏపీ క్యాబినెట్ భేటీ కానుంది. ఈ సమావేశంలో మంత్రులు పలు కీలక అంశాలపై చర్చించి ఆమోదం తెలపనున్నారు. రాజధాని అమరావతి సహా ఏపీ అభివృద్ధికి సీఎం -మిగతా 2 లో

## కంచెగచ్చిబౌలి భూముల వివాదం

సుప్రీంలో ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు




**న్యూఢిల్లీ తరంగాలు**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలి భూములు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతున్న వేళ ఈ భూములపై తెలంగాణ -మిగతా 2 లో

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# ధరణి స్థానంలో భూభారతి

(మొదటి తరువాయి)

మండలాల్లో అమలు చేయనున్నారు. జూన్ 2వ తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోర్టల్ అందుబాటులోకి రానుంది. ప్రజల నుంచి అవసరమైన సూచనలు స్వీకరించి, తగిన మార్పులు చేయాలని ఇప్పటికే రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ప్రజల నుంచి వచ్చే స్పందన మేరకు ఈ పోర్టల్‌ను ఎప్పటికప్పుడు ఆధునీకరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్,మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, మంత్రులు ఉత్తమ్,పొంగులేటి, పొన్నం,జూపల్లి ,మేయర్ గద్వాల విజయలక్ష్మీ పలువురు నేతలు, రెవెన్యూ అధికారులు హాజరయ్యారు. పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాతుతూ.. ధరణి రాష్ట్ర రైతులకు ఒక పీడ కల లాంటిదని అభివర్ణించారు. ధరణి పోర్టల్‌తోనే తహసీల్దార్‌పై పెట్రోల్ పోసి హత్య చేసే పరిస్థితి తలెత్తిందన్నారు. గత 65 ఏండ్లుగా భూములకు సంబంధించిన వివరాలను రెవిన్యూ సిబ్బందే కాపాడారు.. కానీ గత బీఆర్ఎస్ పాలకులకు ధరణి వచ్చాకే రెవిన్యూ సిబ్బంది దొంగలుగా కనిపించారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ సిబ్బందిని దొంగలుగా చూపి వేలాది ఎకరాలను కొల్లగొట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన భూచట్టాలను ఉన్నఫళంగా తొలగించి.. ధరణి పోర్టల్ తీసుకొచ్చారని.. ధరణితో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. ధరణి స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి అన్ని వివరాలను పొందుపరిచిందని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని 69 లక్షల కుటుంబాలకు అంకితం చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో 100 ఏళ్లు భూముల కోసమే పోరాటం జరిగిందని.. నిజాంకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య పోరాటం చేశారని గుర్తు చేశారు. పాదయాత్ర సమయంలో రాష్ట్రంలోని భూసమస్యలు తెలుసుకున్నానని.. అప్పుడే ధరణి స్థానంలో కొత్త వ్యవస్థ తీసుకురావాలని నిర్ణయించుకున్నామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం వచ్చాక ధరణిని బంగళాఖాతంలో వేస్తామని అనాడే చెప్పాం.. చెప్పినట్లుగానే అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను తీసేసి దాని స్థానంలో భూభారతి తీసుకొచ్చామన్నారు. వివిధ రాష్ట్రాల్లో భూచట్టాలను పరిశీలించాకే భూభారతి చట్టం రూపొందించామని తెలిపారు. అన్ని వర్గాల నుంచి సలహాలు తీసుకున్నాకే దీనిని ప్రారంభించామన్నారు. పైలెట్ ప్రాజెక్ట్‌గా 4 మండలాలను తీసుకున్నామన్నారు. ప్రతీ గ్రామంలో రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించామన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే రెవెన్యూ సిబ్బంది ముఖ్యం. రెవెన్యూ సిబ్బందిని మా ప్రభుత్వం 100 శాతం నమ్ముతుందని పేర్కొన్నారు. తాము చేసే తప్పులకు రెవెన్యూ సిబ్బందిని బలి చేసే సంస్కృతికి మేం వ్యతిరేకమని స్పష్టం చేశారు. గత సీఎం కేసీఆర్ రెవెన్యూ శాఖను ఎలా దూషించారో చూశాం. ఎలుక దూరిందని ఇల్లు తగలబెట్టే వ్యవహారం చేశారు. కానీ రెవెన్యూ సిబ్బంది ఆత్మగౌరవమే మా ఆత్మగౌరవమని అన్నారు. 69 లక్షల మందికి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ శాఖ రెండు కళ్లలాంటివన్నారు. మనుషులకు ఆధార్ మాదిరిగా భూములకు భూదార్ అని అన్నారు. భూమి హద్దులు నిర్ణయించేంది రెవెన్యూ సిబ్బందేనని.. భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా రెవెన్యూ సిబ్బంది చూసుకోవాలని సూచించారు. రైతులు పిలిచి భోజనం పెట్టి మాట్లాడేలా రెవెన్యూ సిబ్బంది తీరు ఉండాలని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు ప్రతి మండలంలో పర్యటించాల్సిదేనన్నారు. ఇకపోతే ప్రయోగాత్మకంగా 3 మండలాల్లో ఈ పోర్టల్‌ను అమలు చేయనున్నారు. జూన్ 2 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రజల నుంచి అవసరమైన సూచనలు స్వీకరించి, తగు మార్పులు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే స్పందన మేరకు ఎప్పటికప్పుడు పోర్టల్‌ను అప్‌డేట్ చేయనున్నారు. 566 రైతువేదికలలో భూ భారతి పోర్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని లైవ్ టెలికాస్ట్ చేశారు. భూ భారతి అమలుకు పైలట్ ప్రాజెక్ట్ గా నల్గొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్, రంగారెడ్డి జిల్లాలోని కీసర, సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇన్నాళ్లు ధరణి పోర్టల్‌లో జరిగిన వ్యవసాయ భూముల అమ్మకాలు, కొనుగోళ్లు.. ఇకపై భూభారతి పోర్టల్‌లోనే జరగనున్నాయి. గతంలో ధరణి తీసుకొచ్చిన సమయంలో భూముల లావాదేవీలకు కొన్నిరోజుల పాటు ఆటంకం ఏర్పడగా, ఈసారి అలాంటి ఇబ్బందులేవీ లేకుండా ప్లాన్ చేశారు.

# పర్యావరణ విధ్వంసం లో కాంగ్రెస్ బిజీ

(మొదటి తరువాయి)

ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి
అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేద్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండిపడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసిందని ఆగ్రహించారు. వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం-2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారం పొందేందుకు రాజ్యాంగాన్ని ఓ ఆయుధంగా కాంగ్రెస్ మార్చిందని ధ్వజమెత్తారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు- వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు. ఎవరికీ మంచి చేయరాదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని అన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నా యన్నారు. కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని దుయ్యబట్టారు.

## అంబేద్కర్ చూపిన మార్గంలోనే తెలంగాణ సాకారం

(మొదటి తరువాయి)

కేసీఆర్ ఆచరణలో పెట్టారన్నారు. దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. అబద్ధపు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ.12 లక్షల కాదుకదా.. 12 రూపాయలు కూడా ఇవ్వరని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీ-ఆర్.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు అంబేద్కర్ ఆలోచనలే కారణమన్నారు. ప్రజాస్వామ్యంలో మందబలంతో అవతలివారి గొంతు నొక్కేయడం ఉండకూడదని అందరితో కొట్లాడి కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు ఉన్న రాష్ట్రం అనుమతి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చా రన్నారు. మనం ఇప్పుడు తెలంగాణలో మాట్లాడుతున్నామంటే దానికి కారకుడు ఒకేఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదన్నారు. అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమని, దళిత బిడ్డ కాబట్టి దళిత జాతికి మాత్రమే నాయకుడు అన్నట్టు-గా కొందరు ఆయనను తక్కువ చేసే ప్రయత్నం చేస్తారు. స్వాతంత్ర్యర కోసం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, వారితోపాటు- కొట్లాడిన వేలాది లక్షలాది మంది ఎలాగైతే కీలకపాత్ర పోషించారో, స్వాతంత్ర్యానంతరం ఆధునిక భారతావనికి అంబేద్కర్ పునాది వేసిన అద్భుతమైన నాయకుడు అంబేద్కర్. దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు చిన్న చిన్న రాష్ట్రాలు ఉండేవి. ఎన్ని భాషలు, మతాలు, కులాలు, ఉపకులాలు, సంస్కృతులు ఉండేవి. నలుగురు కలిసిఉండటం కష్టం. ఇన్ని వైవిధ్యాలున్న ఈ దేశాన్ని శాశ్వతంగా సుదీర్ఘ కాలం కలిసిఉండాలంటే ఏం చేయాలని అంబేద్కర్, డాక్టర్ ఫజల్ అలీ వంటి మేధావులు ఆలోచించి భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆలోచన చేశారు. ఆ సమయంలోనే ఒక రాష్ట్రంలో ఒక భాష ఉండాలనేది మంచి ఆలోచనే, కానీ కచ్చితంగా ఒక భాషకు ఒక రాష్ట్రం ఉండాలనది తప్పు. ఒక భాషకు నాలుగైదు రాష్ట్రాలు ఉండొచ్చు. పరిపాలనా సౌలభ్యం చిన్న రాష్ట్రాలు ఉంటే తప్పులేదని ఆలోచన చేసిన నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. నాడు అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలనే మనం పాటిస్తున్నాం. 78 ఏండ్ల తర్వాత కూడా రాజ్యాంగమే మనలను కాపాడుతున్నది.

## దొరలకు,భూస్వాములకు అనుకూలంగా ధరణి

(మొదటి తరువాయి)

చట్టం చేసిందని ఆరోపించారు. ధరణి ఆరాచకాల ఫలితం అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించింది. ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు ఉపయోగపడే పోర్టల్ తెచ్చాం. ప్రజలు ఆమోదించని చట్టం కాబట్టే.. ధరణిని పక్కన పడేశాం. కలెక్టర్ దగ్గర ఉన్న అధికారాలను వికేంద్రీకరణ చేశాం. వివిధ రాష్ట్రాల్లోని భూచట్టాలన్నింటినీ అధ్యయనం చేసి.. ఉత్తమ చట్టం రూపొందించాం. హరీశ్‌రావు వంటి నేతల సూచనలు కూడా స్వీకరించాం. ముసాయిదాను మేధావులు, రైతుల ముందు పెట్టామని పొంగులేటి తెలిపారు. దొరల కోసం నాడు కేసీఆర్ ధరణి తెచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ధరణితో సామాన్యులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని చెప్పారు. ఆనాటి దొరలు తెచ్చిన చట్టం వారి స్వార్థం కోసం తెచ్చారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక ధరణిని బంగాళాఖాతంలో వేస్తామన్నం..వేశామన్నారు. ధరణితో కంటిమీద కుణుకులేకుండా చేశారన్నారు. కేసీఆర్ పేరుకు ధరణి చట్టం తెచ్చారు కానీ రూల్స్ లేవన్నారు. దొరకు తెల్లవారుజామున ఏ ఆలోచన వస్తే అదే రూల్ అని సెటైర్ వేశారు. వీవీఆర్వో, వీఆర్ఏలు చెప్పినట్టు- వినలేదని కేసీఆర్ అందరినీ తొలగించారు. భూభారతి చట్టంతో అధికారులు అహర్నిశలు కష్టపడ్డారు. కలెక్టర్ల దగ్గరున్న కొన్ని పవర్స్ ను కింది అధికారులకు ఇచ్చాం. పలు రాష్ట్రాల్లో ఉన్న భూచట్టాలను అధ్యయనం చేసి..చట్టాన్ని రూపొందించాం. 2020 చట్టం చేయకుముందు రైతులు సంతోషంగా ఉన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉన్న రైతుల కోసం కష్టపడ్డాం. నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్ గా అమలు చేస్తున్నాం. ఏప్రిల్ 17 నుంచి రెవెన్యూ అధికారులే మీ గ్రామాలకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారు. మే మొదటి వారంలో ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా చేస్తాం. జూన్ 2 తర్వాత ప్రతి మండలానికి రెవెన్యూ అధికారులు మీ గ్రామాలకే వస్తారు. భూములున్న ఆసాములు,రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ చట్టం రూపొందించే అవకాశం వచ్చినందుకు నా జన్మ ధన్యమైంది. అని పొంగులేటి అన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

(మొదటి తరువాయి)

ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం, మొత్తం 56 ఎస్సీ కులాలను మూడు విభాగాలుగా వర్గీకరించింది. మూడు గ్రూపులుగా విభజన, రిజర్వేషన్ల కేటాయింపు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రూప్-ఆ లో అత్యంత వెనుకబడిన కులాలకు 1 శాతం రిజర్వేషన్, గ్రూప్-ఇ లో మధ్యస్థ లబ్దిదారులకు 9 శాతం రిజర్వేషన్, గ్రూప్- ఈలో మెరుగైన స్థితిలో ఉన్న కులాలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఈ విధంగా మొత్తం 15 శాతం రిజర్వేషన్లను వర్గీకరించిన రూపంలోనే కొనసాగించనున్నారు. ఈ వర్గీకరణ సామాజిక న్యాయానికి, సమతా స్థాపనకు దోహదపడుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన పోరాటానికి నేడు చట్టబద్ధత లభించింది. ఇది బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగడంలో ముఖ్యమైన అడుగని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో పేదలకు మెరుగైన అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే, ప్రభుత్వం చేపట్టిన పలు ప్రజాహిత పథకాలపై ఆయన వివరించారు. యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రైతులు, రైతు కూలీలకు ఎకరాకు రూ.12 వేలు ఆర్థిక భరోసాగా అందిస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించామని, భూమిపై హక్కుల కోసం భూభారతి పథకానికి శ్రీకారం చుట్టామని వివరించారు. ఈ నిర్ణయాలు తెలంగాణలోని ఎస్సీ వర్గాలకు సామాజిక, ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రగతిపథంలో ముందడుగు వేయడం అని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గతంలో గోవులకు కనీసం పరిశుభ్ర దాణా ఇవ్వలేదు

(మొదటి తరువాయి)

జరిగాయన్నారు. దాణా, మందుల సరఫరా కాంట్రాక్ట్ లోను భారీగా అక్రమాలు, అవకతవకలు చోటు-చేసుకున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇపుడు వీటిపై చర్యలు చేపట్టామన్నారు. గతంలో విజిలెన్స్ అధికారులను అనుమతించలేదని, ఇపుడు ఎవరైనా గోశాలకు వెళ్లి చూడవచ్చని, చాలా పారదర్శకంగా వ్యవహరిస్తున్నామన్నారు. టిటిడి గోశాలలో పాల ఉత్పత్తిలో గతం కంటే అదనంగా గోవులు పాలు ఇస్తున్నాయన్నారు. మార్చి 2021 నుండి మార్చి 2024 వరకు టిటిడి గోశాలలో పలు అక్రమాలు, అవకతవకలు జరిగాయని అప్పటి విజిలెన్స్ నివేదికలలో తేటతెల్లమవుతోంద న్నారు. గోశాలలో గోవులకు కాలం చెల్లిన మందులు, ఎక్కడ తయారు చేశారో లేబుల్ లు కూడా లేని మందులు గోవులకు ఇచ్చినట్లు తెలిపారు. , పురుగులు పడ్డ దాణా, పాచిపట్టిన నీరు అందించారని, చనిపోయిన గోవుల వివరాలను నమోదు చేయలేదని టిటిడి విజిలెన్స్ నివేదికలలో నమోదైనా ఎలాంటి చర్యలు తీసుకోకుండా దాచిపెట్టారని మాట్లాడారు. తీవ్ర వ్యాధులతో ఉన్న గోవులను ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాల్సి ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. హిందువుల మనోభావాలతో ముడిపడిన అంశమైనా ఏమాత్రం శ్రద్ధ తీసుకోలేదన్నారు.

## తెలంగాణలో ఇదిచారిత్రాత్మక రోజు

(మొదటి తరువాయి)

ప్రస్తావించినా గత ప్రభుత్వం పట్టించుకోలె. ధరణితో ఎంతో మంది రైతులు కన్నీళ్లు పెట్టారుధరణిని బంగాళాఖాతంలో వేస్తామని ఆనాడే చెప్పినం. భూమి అంటే నమ్మకం, ఆత్మ గౌరవం. ప్రజలకు పనికొచ్చే చట్టం తెస్తామన్నాం..చెప్పినట్టు- చేశాం. హక్కులు కోల్పోయిన రైతులకు హక్కులు కల్పించేందుకు భూ భారతి తెచ్చాం. భూ భారతిని ప్రజలకు అంకితం చేస్తున్నం. పదేళ్లలో అసైన్ మెంట్ కమిటీలు లేవు. అసైన్ మెంట్ కమిటీ-ని పునురుద్ధరిస్తాం. ఏళ్లుగా సాగు చేసుకుంటు-న్న వారికి పట్టాలిస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వం అని ప్రజలు నమ్ముతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాల కోసం చట్టాలు తెస్తుంది కానీ పాలకుల కోసం కాదు. గత సర్కార్ హయాంలో తహసీల్దార్ పై పెట్రోల్ పోసి రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. భూమికి, రైతులకు విడదీయలేని బంధం ఉంది ఆ బంధం అలాగే ఉంచాలి.మొదటి సారి రైతులకు పట్టాలిచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని భట్టి అన్నారు.

## కంచెగచ్చిబౌలి భూముల వివాదం

(మొదటి తరువాయి)

ప్రభుత్వం సుప్రీంకోర్టులో సోమవారం అఫిడవిట్ దాఖలు చేసింది. ప్రధాని మోడీ కూడా తాజాగా విమర్శలుచేశారు.ఈ భూములపై ఏప్రిల్ 16వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వ భూములేనని ఆ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. ఈ భూముల్లోనే సెంట్రల్ యూనివర్శిటీ-, మరికొన్ని ఇనిస్టిట్యూట్‌లు, బస్ స్టాండులు తదితర సౌకర్యాలు ఎన్నో వచ్చాయని సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం సోదాహరణగా వివరించింది. సుమారు 20 ఏళ్లకుపైగా 400 ఎకరాల స్థలం న్యాయ వివాదంలో ఉన్నందున అక్కడ చెట్లు- మొలిచి.. అటవీ ప్రాంతంగా మారిందని ఈ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం వివాదాస్పదం కావడంతో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమార్ గత రెండు రోజులుగా ఢిల్లీలోనే ఉండి. సీనియర్ న్యాయవాదలతో చర్చించి.. ఈ అఫిడవిట్‌ను సిద్ధం చేశారు. సోమవారం దీనిని సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. మరోవైపు హైదరాబాద్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత జరిగింది. మరోవైపు ఉచిత పథకాల కారణంగా ప్రభుత్వ ఖజానాలో నిధులు నిండుకొన్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలిలోని దాదాపు 400 ఎకరాలు వేలం పాట నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ స్థలంలో జేసీబీల సాయంతో చెట్లను సైతం నరికి వేయించింది.

## నేడు ఏపీ కేబినేట్ భేటీ

(మొదటి తరువాయి)

చంద్రబాబు కంకణం కట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు ఈ జరిగే సమావేశంలో రాజధాని, సీఆర్డీయే, నూతన అసెంబ్లీ, హైకోర్ట్ భవనాల నిర్మాణం వంటి కీలక అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. సీఆర్డీయే 46వ అథారిటీలో ఆమోదించిన అంశాలన్నింటికీ ఏపీ క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. రాజధాని అమరావతి నిర్మాణం కోసం సీఆర్డీయే కమిషనర్ నిధులు సమీకరించుకునే అంశంపై మంత్రులు చర్చించనున్నారు. అనంతరం నిధుల సమీకరణకు క్యాబినెట్ అనుమతి ఇవ్వనుంది. అలాగే ఉండవల్లి, పెనుమాక రైతుల జరీబు భూములకు రిటర్నబుల్ ఎలాట్లు- ఇచ్చే అంశంపై సీఆర్డీయే అథారిటీ- తీసుకున్న నిర్ణయానికి క్యాబినెట్లో అనుమతి లభించనుంది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ నూతన అసెంబ్లీ, హైకోర్ట్ భవనాల టెండర్లకు మంత్రిమండలి ఆమోదం తెలపనుంది. 5వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన అంశాలకు సైతం క్యాబినెట్‌లో గ్రీన్ సిగ్నల్ పడనుంది. కొత్తగా రూ.30,667 కోట్ల పెట్టుబడులు.. 32,133 ఉద్యోగాలు కల్పించే ప్రతిపాదనలకూ ఆమోదముద్ర వేయనున్నారు మంత్రులు. అలాగే రాజధానిలో ఐటీ- కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపులు చేసే అంశంపైనా చర్చించి ఆమోదం తెలపనున్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించండి

**–క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందజేశారు.**



**పాలేరు ఆర్సీ, 14ఏప్రిల్ (తరంగాలు)** గ్రామస్థాయిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల మైన మాకు అనే సమస్యలు ఉన్నాయని,మా సమస్యలను రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని, కూసుమంచి మండలంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించటం తో పాటు ఎఫ్టీలుగా కన్వర్ట్ చేసి మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని . మా న్యాయమైన సమస్యలను పరిష్కరించి మా కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. గత 2006 సంవత్సరం నుండి 20 సంవత్సరాలుగా గ్రామపంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ కార్యదర్శికి అసిస్టెంట్లుగా నియామకమైన ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామంలోని ఉపాధి కూలీలకు నిత్యం అందుబాటులో ఉంటూ కేవలం ఉపాధి హామీ పనులను కాకుండా ప్రభుత్వం చేపడుతున్న అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాల అమలులో మా వంతుగా పనిచేస్తున్నామని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న మమ్ములను, మా సేవలను గత ప్రభుత్వాలు గుర్తించకపోవడం చాలా బాధాకరమని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత 2023 ఎన్నికల మేనిఫెస్టోలో మా ఫీల్డ్ అసిస్టెంట్కు పే స్కేల్ వర్తింపచేస్తూ వేతనాలు పెంచి మాకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు నెరవేరుస్తూ, మా న్యాయమైన సమస్యను పరిష్కరించడంతోపాటు, గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే ఇప్పించగలరని కోరారు. 4779 సర్కులర్ ను రద్దుచేసి, లిస్ట్ మూడు కింద తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్ల ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు మాదాల ఉపేందర్ రావు, వి.రామారావు, డి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో కాసాని వీరేష్ ముదిరాజ్



**తరంగాలు కుత్బుల్లాపూర్** రాజీవ్ గాంధీ నగర్ కాలనీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రాజీవ్ గాంధీ నగర్ కమిటి ఆహ్వానం మేరకు అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాసాని వీరేశ్ ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ కాసాని సుధాకర్, చంద్రగిరి సతీష్ పార్టీ యూత్ అధ్యకులు ప్రవీణ్ గౌడ్, ఖాదర్, ముద్దసాని మహేందర్, పార్టీ ఎన్ ఏం సీ మైనారిటీ ఉపాధ్యాకులు మహమ్మద్ సలీం , చెన్న కేశవ్, మల్లేష్, మరియు అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.





**వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 14,(తరంగాలు)** భారత రాజ్యాంగ నిర్మాత భరతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి కరిమాబాద్ అంబేద్కర్ భవన్ వద్ద ఘనంగా నిర్వహించారు. సోమవారం రోజు కరీమాబాద్ అంబేద్కర్ భవన్ వద్ద మహనీయుల విగ్రహాలకు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.కరీంనగర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జక్కుల రాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మల అంబేద్కర్ భావన కమిటీ అధ్యక్షులు నీల మల్లేశం మహిళా నాయకురాలు తరాల రాజమణి వాడు పెద్దలు కడారి కుమార్ పాల్గొని పూలమాలలు సమర్పించి ఘనంగా మోటర్ బైక్ ర్యాలీని నిర్వహించారు.అంబేద్కర్ భవన్ పురవీధుల నుండి బైక్ ర్యాలీ కొనసాగగా ఉర్సు గుట్ట సిఎస్ఆర్ గార్డెన్ నుండి హనుమకొండ సర్కిల్ బయలుదేరి అక్కడినుండి వాళ్ళ తిరిగి మున్సిపల్ కార్పొరేషన్ వద్దకు చేరుకొని అక్కడ నివాళులర్పించి ఘనంగా మోటార్ బైక్ ను ర్యాలీని కొనసాగించారు.ప్రతి సంవత్సరం లాగా పెద్ద ఎత్తున బైక్ ర్యాలీని కొనసాగిస్తూ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని విస్మరించుకుని వాడవాడలా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇతి కార్యక్రమంలో యువజన సంఘం ప్రధాన కార్యదర్శి తరాల రవితేజ,కోశాధికారి బొమ్మల రాంప్రసాద్ ఈ జన సంఘం నాయకులు నీలం స్వామి,బొమ్మల గౌతం,తరాల సారయ్య,ఒగ్గుల నరేందర్, నీలం రాజు,కారం శెట్టి శంకర్, మహిళా నాయకులు ఎరుకుల కళావతి,కడారి మనోహర,సురేష్,సిద్ధార్థ, వినోద్,రవితేజ సుమారు 100 మంది కార్యకర్తలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# క్యాంపు కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు







**పాలేరు ఆర్సీ, 14ఏప్రిల్ ,(తరంగాలు)** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , కూసుమంచి క్యాంపు కార్యాలయంలో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్ని క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, సిడిసి చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంకెన వాసు, బానోతు రాము కుమార్, మాదాసుపేందర్ రావు, బజ్జూరు వెంకటరెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి, చిలకపత్తిని రామారావు, జనార్దన్ గౌడ్, చాట్ల పరుశురాం, దామళ్ళ పాపారావు, కొండా శ్రీనివాసరావు, మోదుగు వీరభద్రం, భారీ వీరభద్రం, చెన్ను వెంకటరమణ, ఏఎంసీ డైరెక్టర్స్ సుధీర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, బానోతు రవి, విష్ణు, అంతోటి వెంకన్న, వసంత, దామోదర్, నాగయ్య, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

**కూసుమంచి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని, అనేక సంస్కరణలకు రూపకల్పన చేశారని, అలాంటి అంబేద్కర్ అందరివాడు, ఆదర్శనీయుడని కూసుమంచి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు కొనియాడారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను కూసుమంచి జర్నలిస్ట్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి జర్నలిస్టులందరూ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చిత్రపటం దగ్గర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు పెంద్ర అంజయ్య మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నేటి యువత అంబేద్కర్ లాంటి మహానీయుల అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పెంద్ర అంజయ్య, కోశాధికారి గరిణె. నాగేశ్వరరావు, గౌరవ సలహాదారులు పందిరి వెంకటరెడ్డి, సారబుడ్ల గోవిందరెడ్డి, కార్యదర్శులు జల్లెపల్లి వెంకటేశ్వర్లు, మేడవరపు రాంబ్రహ్మం, సహాయ కార్యదర్శి ఇరుగు శ్రీనివాస్, కొలిక పొంగు సతీష్, ప్రచార కార్యదర్శి, కొండా శ్రీనివాస్ రావు, పోశం నాగార్జున, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ కొమ్ము వెంకటేష్, రాయబారపు రమేష్ తదితరులు హాజరైయ్యారు..

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ & బాబు జగ్జీవన్ రావు ల విగ్రహాలు ఆవిష్కరించిన,మాజీ ఎమ్మెల్యేలు.

**కందాళ ఉపేందర్ రెడ్డి ,సండ్ర వెంకట వీరయ్య**





**పాలేరు ఆర్సీ 14(తరంగాలు).** పాలేరు నియోజవర్గం కూసుమంచి మండలం రాజుపేట గ్రామం నందు భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజుపేట గ్రామం నందు డా " బాబాసాహెబ్ అంబేద్కర్ & బాబు జగ్జీవన్ రావు విగ్రహలను ఆవిష్కరించిన పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పూలదండ వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సమ సమాజ స్వప్నికుడు దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి,భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న 'బాబా సాహెబ్ గారి కృషి మరువలేనీది అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి బీ ఆర్ ఎస్ ,మండల పార్టీ, మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ నాయకులు గ్రామ అధ్యక్షులు స్థానికులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ లో నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు.




**ఏప్రిల్ 14. తరంగాలు ప్రతినిధి** వెల్జాల్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరి వాడనికాంగ్రెస్ నాయకులు అన్నారు.డా.బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు ఆయన మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల ప్రజలు సమాన స్థాయికి వచ్చేంతవరకు ప్రత్యేకమైన వెసులుబాటు కల్పించారని ఆయన చెప్పారు.భారత దేశం లో రాజ్యాంగాన్ని ఖురాన్, బైబిల్, భగవత్ గీత లాగా ఆచరిస్తారని, అందుకే మన దేశంలో ఎటువంటి వైషమ్యాలు లేకుండా అన్ని వర్గాలు ఆనందంగా ఉన్నాయంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణం అన్నారు.అధికారంలో ఉన్న నాయకులు గానీ, చట్టాలు అమలు చేసే అధికారులు కానీ, అంబేద్కర్, పూలే స్ఫూర్తిని వాళ్ళు అర్థం చేసుకుంటే మన భారతదేశం అఖండంగా మిగతా దేశాల కంటే గొప్పగా నిలబడుతుందని వారు అన్నారు.అగ్ర వర్ణాలు, బడుగు బలహీన వర్గాలు, మైనారిటీలు అందరూఈరోజుసుఖసంతోషాలతోభారతదేశంలోఉం డగలుగుతున్నారంటే దానికి కారణం అంబెద్కర్ చూపిన విధానం అని స్పష్టం చేశారు.అంబేద్కర్ ని చూస్తే తన చేతిలో ఒక పుస్తకాన్ని చేత పట్టుకున్నారంటే ఈ దేశంలో ప్రతి పేదవాడు చదువుకోవాలని సంకేతం అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పి కో ఆప్షన్ సభ్యులు ముజిబుర్ రహమాన్, మాజీ సింగల్ విండో చైర్మన్, ఏ అంజయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీలు జి శ్రీనివాస్ మూర్తి, ఎం అంబాజీ, మాజీ ఉపసర్పంచ్లు బి నర్సింలు, ఎంఏ అజీజ్ , మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎం శరత్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, పి సుల్తాన్, వి కుమార్, నాయకులు ఏ. వెంకటరెడ్డి, వి శేఖర్ రెడ్డి, టీ రాఘవేందర్ గౌడ్, వి రాజు, ఎల్ మల్లేష్, ఎల్ అజయ్, పి విష్ణు, అబ్బాస్, దుబ్బ గణేష్, చలి చీమల యాదయ్య,వి. యాదయ్య, దుబ్బ గణేష్, వి. జంగయ్య, ఎండి నసీర్, దూల్ల శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ ప్రదాత జయంతి వేడుకలు

**బిఅంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ.**



**గణపురం ఏప్రిల్ 14 తరంగాలు:**
గణపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బిఆర్. అంబేద్కర్ 134 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, మండల కేంద్రంలో ఘనంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్, గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, జిల్లా వ్యవసాయ శాఖ ఉపాధ్యక్షులు రేపాక రాజేందర్ , భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, సైదులు కామెడీ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బొల్లి బాబు మాదిగ , మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని శంకర్ గౌడ్ ,మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సైదులు, మాజీ సర్పంచ్ కట్ల శంకరయ్య అంపోజ్వుల రవీందర్ రెడ్డి కోటగుళ్ల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు దూడపాక పున్నం , డీలర్ దూడపాక శ్రీనివాస్, తిక్క రాధాకృష్ణ, దూడపాక దుర్గయ్య , సోన్నాయిల వెంకటేష్, ఎలికెటి సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ లాదల్ల బిక్షపతి, ఆలూరి రాజు, ఎంజపెల్లి శంకర్, ముప్పిడ శంకర్, శనిగరపు సుకుమార్, మనీ ,సంపత్ , తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు





**వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 14,(తరంగాలు)**
వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని శివానగర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పోలేపాక నరేందర్ ఆధ్వర్యంలో నూతన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవాదాయ అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరవడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బహుముఖ ప్రజ్ఞాశాలి మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భావితరాలకు మార్గదర్శకాలు కావాలని తెలియజేశారు అనంతరం నూతన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి గణ నివాళులు అర్పించారు. అనంతరం సామాజిక ఉద్యమకారుడు పోలేపాక యాదగిరి ప్రసాద్ కి అంబేద్కర్ సంఘం తరపున సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అన్నదానం కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**గణపురం ఏప్రిల్ 14 తరంగాలు:**
మండలంలోని చెల్పూర్ వీరయ్య పల్లి గ్రామంలో సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హరిజన కాలనీ నుండి ర్యాలీ చేపట్టారు. ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నడిపెల్లి మధుసూదన్ రావు, కావటి రవి పొన్నగంటి మలహర్రావు, కొత్త వెంకటేశ్వర్లు, చెన్నూరి మధుకర్ పొనగంటి సతీష్ పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్ అంబేద్కర్ యువజన విభాగం నాయకులు పొనగంటి కమలాకర్ ఎరుక సారంగపాణి మిట్టపల్లి గణేష్ , పెరుక రాజకుమార్, అక్కల రాము పెరుక జంపయ్య , బీరెల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రాత్రికి రాత్రే ఎన్ఫోర్స్మెంట్ వచ్చే ఎక్కడి దొంగలు అక్కడే గప్ చుప్

**కల్వకుర్తిఏప్రిల్ 14 తరంగాలు ప్రతినిధి**
రైస్ మిల్లుల ముసుగులో అసంఘిక కార్యక్రమాల అడ్డగా మారుతున్నాయా?నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో సెలవు దినం లోను అప్రమత్తమైన అధికారులు పలువురి పిర్యాదులతో ఓ రైస్ మిల్లును రోజంతా తనిఖీ చేసి 1075 క్వింటాళ్ల రేషన్ బియ్యంగా నిర్ధారించి కేసు కట్టిన సంఘటన పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఈ తనిఖీలు రాష్ట్ర స్థాయి అధికారులు నిర్వహించడంతో హైదరాబాద్ రహదారిలో గల ఓ రైస్ మిల్లులో , గతంలోనే ఒక విలేకరిపై తప్పుడు ఆరోపణలతో కేసు కట్టించే ప్రయత్నం చేసిన ఈ యజమానులు రాత్రికి రాత్రే రేషన్ బియ్యాన్ని అక్కడినుండి తరలించినట్టు పిల్లి వచ్చే ఎలుక గప్ చుప్ అన్న చందంగా సర్దుకున్నట్టు పలు ఆరోపణ వినిపిస్తున్నాయి.అదేవిధంగా భారీ గోడలు, నిఘా నేత్రాలు, ప్రహరీగేటుకు తాళాలు వేసి మూడంచల భద్రతతో రేషన్ రీసైకిలింగే గాక పలు అసాంఘిక కార్యకలాపాలకుపాల్పడుతున్నట్లు తోటి మిల్లర్లు ఆరోపిస్తున్నారు. ఇతర రైస్ మిల్లర్లు తెరిచిన పుస్తకంగా మేము వ్యాపారం చేస్తున్నామని వారు మాత్రం మూడు అంచల భద్రతతో పలు అసాంఘిక






కార్యపారకలాపాలకు పాల్పడుతున్నట్లు,పలు సందర్భాల్లో ప్రహరీ గేటును పోలీసులు సైతం తెరవనీయలేకపోవడం లో అసలు మర్మమేంటని అంతు చిక్కటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.కాగా నూతన నాయకుడిగా ఎన్నికైన ఒకరు కూడా ఈ మూడంచెల భద్రతతో రేషన్ రీసైకిలింగ్ తో పాటు వివిధ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడా అనే అనుమానం వ్యక్తం అవుతుంది. నాయకుడిగా ఎన్నిక అయ్యేందుకు ఓనియోజకవర్గానికి శాసనసభ్యుడు ఎలా చక్రం తిప్పుతారో అదే రీతిలో విందు, వినోదాలతో ఆకర్షిస్తూ విజయం సాధించారని కూడా బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. నాయకుడిగా ఉంటే ఏదేచ్ఛగాఎదురులేని వ్యాపారునిగా వ్యాపార దిగ్గజముగా ఎదగగలం అని, చలనచిత్ర సన్నివేశాలను తరదన్నేలా చక్రం తిప్పారని తన ప్రత్యర్థి వర్గం ఆరోపిస్తుంది.మొత్తం మీద బహిరంగంగానే బరితెగించి లారీలకు లారీలు అక్రమంగా రేషన్ బియ్యాన్ని రీసైకిలింగ్ చేస్తున్న విషయాన్ని ఫిర్యాదు దారులు జిల్లా స్థాయి అధికారులు పట్టించుకోవడం పోవడంతో రాష్ట్రస్థాయి అధికారులను ఆశ్రయించారని సమాచారం.

## స్వేచ్ఛ,స్వాతంత్ర్యం అందించిన మహనీయులు నవ భారత నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్

**అదనపు కలెక్టర్లు డా.పి.శ్రీజ,శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 14(తరంగాలు) ఖమ్మం:**
స్వేచ్ఛ,స్వాతంత్ర్యం అందించిన మహనీయులు,నవ భారత నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ అని అదనపు కలెక్టర్లు డా.శ్రీజ,పి.శ్రీనివాస రెడ్డి లు అన్నారు. సోమవారం డా. బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని డా.బి.ఆర్.అంబేద్కర్ చౌరస్తాలోని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి అదనపు కలెక్టర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ,బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బీఆర్.అంబేద్కర్ అని అన్నారు .సమాజంలో అంటరానితనం, బానిసత్వం, అస్పృశ్యతల నిర్మూలనకు,వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి,అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు.అందరూ సమానంగా,ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు,రిజర్వేషన్లు,అన్ని వెనుకబడిన వర్గాలకు సమానత్వం రావడానికి ముఖ్య కారణం అంబేద్కర్ పోరాటమే అని వారు తెలిపారు.అంటరానితనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైన అవమానాలను ఆయుధంగా మలచుకుని డా.బిఆర్.అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని అన్నారు.ఒక్క రోజే కాదని ప్రతి రోజు ఆ మహనీయుని తలచుకోవాలని చెప్పారు .డా.బిఆర్.అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందని అన్నారు.సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి





చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అని తెలిపారు.ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి కావాల్సిన అన్ని హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు.అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని,అందరి వారని,సామాజిక,ఆర్థిక రంగాలకు ఎన్నో సేవలు అందించారని,ఆర్బిఐ ఏర్పాటుకు మూలకారకులు అంబేద్కర్ అని తెలిపారు.అంబేద్కర్ జయంతి మనందరికి పెద్ద పండుగ అని,మహనీయుల సిద్దాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలని తెలిపారు.మానవాళికి దిశానిర్ధేశం చేసిన మహనీయుడు అని కొనియాడారు. మానవాళి జీవన మనుగడ ముందుకు సాగేందుకు జీవితం ఆదర్శమని అన్నారు. డా.బిఆర్.అంబేద్కర్ ఆధునిక ప్రపంచానికి మార్గ నిర్దేశం చేశారని, బహుముఖ ప్రజ్ఞాశాలి అని,అన్ని రంగాలకు ఆరాధ్యుడని అన్నారు.సామాజిక రుగ్మతలను అనుభవించి భావితరాల భవిష్యత్తుకు రుగ్మతలు అడ్డుకారాదని హక్కులు కల్పించారని తెలిపారు.చదువే మార్పుకు మూలమని,ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలని చాటిచెప్పారన్నారు. బిఆర్.అంబేద్కర్ రచించి రాజ్యాంగం వల్లనే మనమంతా ప్రజాస్వామ్యంలో బలంగా నిలబడగలిగామన్నారు. అంతకుముందు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు,తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు,వివిధ సంఘాల నాయకులు డా.బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహనీయుని సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె.సత్యనారాయణ, డా.బీఆర్.అంబెడ్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ కొట్టే సుధాకర్,అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ,గౌరవ అధ్యక్షులు మట్టే గురుమూర్తి, నందిపాటి మనోహర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బస్వరాజపల్లి మున్నూరుకాపు సంఘుము అధ్యక్షునిగా అల్లం బాబు ఎన్నిక



**గణపురం ఏప్రిల్ 14 తరంగాలు:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా, గణపురం మండలం, బస్వరాజుపల్లి గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుని గా అల్లం బాబు పటేల్ ని ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షులు, పెండల సంపత్ పటేల్, ప్రధాన కార్యదర్శి గండు రమేష్ పటేల్ ,మండలాధ్యక్షులు పుప్పాల దీపక్ పటేల్ ల ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా గాజే శ్రీనివాస్ పటేల్, జంగిలి రవీందర్ పటేల్ లను ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శి గా మిట్ట కుమార్ పటేల్, కోశాధికారిగా చింతకుంట్ల రాజు పటేల్, సంయుక్త కార్యదర్శి గా చింతకుంట్ల చిన్న తిరుపతి పటేల్, గౌరవ అధ్యక్షులుగా సైన్ల పెద్ద తిరుపతి పటేల్, సింగం రాజేందర్ పటేల్, చింతకుంట్ల శ్రీనివాస్ పటేల్, జంగిలి సుధాకర్ పటేల్ లను ఎన్నుకోవడం జరిగింది. గౌరవ సలహా దారులుగా సైండ్ల శ్రీనివాస్ పటేల్, పిట్టల సంతోష్ పటేల్ లను మున్నూరు కాపు కుల బాంధవులు అందరూ కలిసి ఎన్నుకోవడం జరిగింది.

## కోటగుళ్ళ గోశాల గోమాతలకు దానా బస్తాల వితరణ



**గణపురం, ఏప్రిల్ 14 తరంగాలు:**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు హన్మకొండ లోని చక్రవర్తి హాస్పిటల్స్ నిర్వాహకులు డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి,డాక్టర్ చంద్రిక రెడ్డి ల కుమారుడు ధ్రువ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం దానబస్తాలను అందజేశారు. మొదట వారి కుమారుడు ధృవ్ జన్మదిన సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమం లో వైద్యులు యూరాలజిస్ట్ నవీన్ కుమార్ రెడ్డి – గైనకాలజిస్ట్ డాక్టర్ రమ్యారెడ్డి దంపతులు వారి కుటుంబ సభ్యులు నిర్మల రెడ్డి శశికళ రెడ్డి గణపురం బీజేవైఎం నాయకులు మంద మహేష్ ఆకుల శ్రీనివాస్ మోరె ప్రేమ్ సాగర్‌లితదితరులు పాల్గొన్నారు.

# డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

-అక్రమ నిర్మాణాలకు అనుమితిచ్చిన మున్సిపల్ అధికారులను సస్పెండ్ చేయాలి
-నాలుగేళ్లుగా ఫిర్యాదులు చేసిన పట్టించుకోని జిల్లా అధికారులు
-విలేకరుల సమావేశంలో సేవా అధ్యక్ష కార్యదర్శులు కొణిదెన మురళి,బి లక్ష్మారెడ్డి ఆవేదన




**ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 14(తరంగాలు) :** ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కొనుగోలు చేసిన 55 ఎకరాల భూమిలో కొంత భాగాన్ని కొందరు అక్రమ పద్దతిలో నకిలీ పహాణి సృష్టించి డబుల్ రిజిస్ట్రేషన్ చేసినవారు,చేయించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు'స్మాల్ ఎంటిటైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్' (సేవా) అధ్యక్ష,కార్యదర్శులు కొనిదెన మురళి,బి.లక్ష్మారెడ్డి లు ఆరోపించారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామ సర్వేనెంబర్ 138 నుండి 145,159,160 లలో 55 ఎకరాల భూమిని టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ వారు 1987 సంవత్సరంలో అట్టి భూమిని కొనుగోలు చేసి,ప్లాట్లుగా విభజించి ఉద్యోగులకు ఇవ్వడం కోసం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.కాగా వీటిలో కొంత భాగాన్ని కొందరు వ్యక్తులు నకిలీ పహాణిలు సృష్టించి ఖమ్మం జాయింట్ సబ్ రిజిస్టార్ సహకారంతో 2018-19 సంవత్సరంలో అక్రమ పద్ధతిలో డబుల్ రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా డబుల్ రిజిస్ట్రేషన్ చేయడం,దానికి ఖమ్మం కార్పొరేషన్ అధికారులు కూడా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం పిఎమ్ఎల్ఏ - 2002 చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై విచారణ చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.గత నాలుగు సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'భూ భారతి'చట్టం వచ్చిన నేపథ్యంలో ఇప్పటికైనా జిల్లా అధికారులు విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.1987లో ఇంటి నిర్మాణం కోసం భూమిని కొనుగోలు చేసుకున్న కొందరు చిరుద్యోగులు నేడు ఆ భూమిలో సొంత ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితిలో ఉన్నారు.పదవీ విరమణపొంది ఆర్థిక, శారీరక ఇబ్బందుల్లో ఉన్నారని, వారి పరిస్థితిని అర్థం చేసుకొని న్యాయం చేయాలని వారు కోరారు.

## ఘనంగా డా. బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 14,(తరంగాలు):** మండల కేంద్రం లో డా. బి. ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మన తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి స్థానిక శాసన సభ్యులు కడియం శ్రీహరి ఆదేశానుసారం జఫర్గడ్ మండల కార్యక్రమ ఇంచార్జి బెలిదే వెంకన్న సారద్యం లో స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల ఐలయ్యసమక్షంలో డప్పు సప్పుళ్లతో ర్యాలీ నిర్వహించి అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ లు అన్నం బ్రహ్మ రెడ్డీ , అన్నేబోయిన బిక్షపతి , గుజ్జరీ రాజు , మాజీ జడ్పీటీసీ లు ఇల్లందుల బేబీ శ్రీనివాస్ , బానోత్ అరుణ శ్రీ రాజేష్,, మాజీ ఎంపీపీ రడపాక సుదర్శన్,మాజీ ఎంపీటీసీ ల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి మార్కెట్ డైరెక్టర్లు,ఇల్లందుల బాబు,బానోత్ సురేష్ నాయక్ అసియా బేగం, ,మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ లు కడియం యువసేన జిల్లా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ అంబేద్కర్ కు ఘనమైన నివాళులు



**కేసముద్రం,ఏప్రిల్ 14, (తరంగాలు)** కేసముద్రం మున్సిపల్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు కేసముద్రం మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కేసముద్రం మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు అనంతరం కేసముద్రం మండలలో అంబేద్కర్ సంఘం భవనం నిర్మాణం కోసం కోటి 50 లక్షలు రూపాయలు నిధులు కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి, ఎమ్మెల్యే మురళి నాయక్ కు ఎంపీ బలరాం నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం , ఎస్సై మురళీధర్ రాజ్, పిసిసి సభ్యులు దశ్రు నాయక్, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,వేముల శ్రీనివాస్ రెడ్డి, సమ్మయ్య గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలపాక నాగరాజు,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ సిహెచ్ వసంతరావు, ఎండి అయుబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, దామరకొండ ప్రవీణ్, మిట్టగడుపుల యాకూబ్, కనుకుల రాంబాబు, మహేందర్,సామల నరసయ్య, పందుల సారయ్య,చేడుపేల్లి ఎలేందర్,అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు రవి, ఏలియా, కృష్ణమూర్తి, మదర్, శ్రీను, జల్లే యాకాబ్రాం,దండు శ్రీను,జలంధర్,ఆనందం, నాగేల్లి శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ పునర్నిర్మాణానికి రూ. 8 లక్షల విరాళం అందజేత



**కేసముద్రం, ఏప్రిల్ 14, (తరంగాలు)** కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామంలో పురాతనమైన ఆంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి కేసముద్రం, ఇంటికన్నె మిత్రబృందం కలిసి 8 లక్షల రూపాయల విరాళాన్ని ఆలయ పునర్నిర్మాణ కమిటీ ప్రతినిధులకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నీలం దుర్గేష్, గణపారపు రమేష్, భువనగిరి శ్రీధర్ , పెద్దగోని రాము, తోనుపునూరి జగదీష్, ఏర్పుల కుమార్, తుంపిల్ల వెంకన్న, కోతి వెంకటరమణ, పెద్దగొని వెంకటేశ్వర్లు, వెంకటేష్, కోతి శ్రీను, మల్లికార్జున్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ సోషాల్ సోషాల్ సర్వీస్




**హన్మకొండ జిల్లా ప్రతినీది ఏప్రిల్ 14,(తారంగాలు)** హన్మకొండ పశ్చిమ నియోజకవర్గం లోని ముస్లిం మైనార్టీ సోషల్ సోషల్ సర్వీస్ ఆఫీసు లో ప్రెస్డెంట్ మహమ్మద్ ఉస్మాన్ .వాయిస్ ప్రెస్డెంట్ మహమ్మద్ నాయబ్ రసుల్ సమీర్ . పూల మాల వేసి నివాళు లర్పించారు రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటో కి పూలమాల వేసి మహనీయునికి ఘన నివాళులు . అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ గారు చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధ్యం చేసిన అంబేద్కర్ రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అని గుర్తుచేశారు. మహాశయుని ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం కృషి భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర అన్నారు. అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని తెలియజేసారు.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దీక్షను తీసుకొని మంచి మార్గంలో నడుస్తూ ఆయన చేసిన సేవలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు....డాక్టర్ . బాబా సాహెబ్ అంబేద్కర్ స్వప్నాలను నిజం చేయడానికి అందరూ కలిసి పాటుపడాలని మహమ్మద్ ఉస్మాన్ పిలుపునిచ్చారు....ఈ కార్యక్రమంలో ప్రెస్డెంట్ ఉస్మాన్ .వాయిస్ ప్రెస్డెంట్ మహమ్మద్ నాయబ్ రసుల్ సమీర్. సీక్రెట్రె మజీద్ .కయషిర్ హైమద్ కమిటీ మెంబర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు....

## అన్నదానం మహాదానం లయన్స్ మాజీ గవర్నర్, పి డి జి లయన్ జి. చెన్న కిషన్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా.



**కడ్తాల్. ఏప్రిల్ 14. తరంగాలు ప్రతినిధి.** అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నదానానికి మించిన దానం మరియు ధార్మిక కార్యక్రమం ఏదీ లేదని, ఆమనగల్లు లయన్స్ క్లబ్ కడ్తాలలో చేస్తున్న ఈ కార్యక్రమాలను అత్యంత నిబద్ధతతో చేస్తున్నారని గుర్తు చేశారు. కడ్తాల లయన్ మెంబెర్స్ ఎంతైనా అభినందనీయులు అని పి.డి.జి లయన్ జి చెన్న కిషన్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తాలు అన్నారు. కడ్తాల్ పట్టణానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు గంప లక్ష్మయ్య పదవ వర్ధంతిని పురస్కరించుకొని గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్, ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మీల్స్ అండ్ వీల్స్ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగావారుమాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో కడ్తాల గ్రామ బస్సు స్టాండ్ వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులందరూ వారి వారి కుటుంబ సభ్యుల జన్మదిన , వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఈ మీల్స్ అండ్ వీల్స్ వెహికల్ ద్వారా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో దాదాపు 350 మందికి అన్నదానం చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి, గంప లక్ష్మయ్య కుటుంబ సభ్యులు గంప శ్రీనివాస్ గుప్తా, గంప రమేష్ గుప్తా, లయన్స్ క్లబ్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు బి. రాము గుప్తా, ఆర్యవైశ్య సంఘం యూత్ వింగ్ అధ్యక్షులు దేవేంద్ర గుప్తా, లయన్ సభ్యులు నాయకులు గుద్దేటి సాయి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేష్, మంగళపల్లి నరసింహ, చేగురి వెంకటేష్, రాఘవేందర్, సతీష్, కొప్పు శ్రీకాంత్, రామకృష్ణ, ఒగ్గు మహేష్, జగదీష్ , బిచ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి






**ఆలేరు ఆర్సి,ఏప్రిల్ 14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలం సోమవారం రోజున డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జె రాములు నాయక్,సూపరింటెండెంట్ ఎలిమినేటి లోకేశ్వర్ రెడ్డి, కార్యాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.గ్రామ పంచాయతీ కార్యాలయంలలో ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు డాక్టర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఆగరుబత్తిలు వెలిగించి కొబ్బరికాయ కొట్టి కార్యక్రమానికి హాజరైన జనాలకు కొబ్బరి ప్రసాదం బిస్కెట్లు పంపిణీ చేశారు. తిమ్మాపురం గ్రామంలో అంబేద్కర్ జయంతిని గ్రామ పంచాయతీ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిహెచ్ జనరంజన్, ఉపాధి హామీ ఏపీఓ ఎన్ రవిందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరి, దేవరాజు రాజశేఖర్, గ్రామస్తులు ఏనుగు లక్ష్మారెడ్డి, కొన్న సతీష్ యాదవ్, కొన్న మల్లయ్య యాదవ్, తోల్పునురి భారతమ్మ, తోల్పునురి నర్సయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి

**మహెూన్నతుడి ఆశయాలను కొనసాగించాలి సోమరపు శ్రీరాములు**



**కేసముద్రం, ఏప్రిల్ 5, (తరంగాలు)**
మహెూన్నతుడు మహనీయుడు భారతదేశపు రాజ్యాంగ పితామహుడు భీంరావ్ రాంజీ అంబేద్కర్ (డా. బాబాసాహెబ్ అంబేద్కర్) 134 వ జయంతి నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు, చైర్మన్ మోహినుద్దీన్ ఆదేశాల మేరకు సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎన్ హెచ్ ఆర్ సి అండ్ డబ్ల్యు ఈ ఓ కేసముద్రం మండల ప్రెసిడెంట్ సోమారపు శ్రీరాములు, జన్ను శీను పూలమాలతో సత్కరించిన అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి. ఈ గొప్ప మహనీయుడి జయంతి జరుపుకోవాలని చాలా సంతోషకరం వారి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిస్తూ తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 14(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని అత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు,బీసీ సెల్ మండల అధ్యక్షులు కట్టెకోల హన్మంతు గౌడ్ , ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్ , కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నాగం లక్ష్మా రెడ్డి, మండల మత్స్యశాఖ అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు దొంతరబోయిన నవ్య భాస్కర్, మాజి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దిగోజు నర్సింహా చారి, మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, ప్యాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, మండల నాయకులు తండ శ్రీశైలం గౌడ్, పరకాల అంజయ్య, పట్టణ ఉపాధ్యక్షులు ఉగ్గే నరేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కూరెళ్ల అనిల్, నాయకులు రంగ స్వామి, కానుకుంట్ల యాదగిరి, గట్టు శేఖర్,ఎలగందుల మహేష్, తొండల అనిల్ కుమార్,గట్టు రాజు,తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి

**ఘనంగా నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 14(తరంగాలు):**
భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన ఆలేరు శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట కాంగ్రెస్ మండల అధ్యక్షులు కానుగు బాలరాజు, తాజా మాజీఎంపీపీ చీర శ్రీశైలం, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు బంధారపు బిక్షపతి గౌడ్, యాదగిరిగుట్ట మున్సిపల్ తాజామాజీ చైర్మన్ సుధా హేమేందర్ గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్, కాన్సిలర్ ముఖ్యర మల్లేష్ యాదవ్, గౌలికర్ అరుణ రాజేష్, బిట్టు హరీష్, కాటబత్తిని ఆంజనేయులు, గుండు నరసింహ గౌడ్, బరిగే రామచందర్ ,బూడిద భాస్కర్, గుడ్ల నరేష్, బుగ్గ ఆంజనేయులు ,హరిప్రసాద్ , బూడిద మధు, మహమ్మద్ సలాం, బోజ సాంబేష్ ,మిట్ట చందర్, మోత్కుపల్లి నవీన్, మూకర్లా వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విదేశీ విశ్వవిద్యాలయం నుండి ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్ పొందిన మొదటి భారతీయుడు": అంబేద్కర్

**నల్లబెల్లి / ఏప్రిల్ 14 తరంగాలు:**
బాబాసాహెబ్ అంబేద్కర్ గా ప్రసిద్ధి చెందిన బిఆర్ అంబేద్కర్ ఒక ఆర్థికవేత్త, రాజకీయవేత్త మరియు సామాజిక సంస్కర్త, ఆ కాలంలో అంటరానివారిగా పరిగణించబడే దళిత సమాజం యొక్క హక్కుల కోసం పోరాడారు (దేశంలోని కొన్ని ప్రాంతాలలో వారిని ఇప్పటికీ అంటరానివారిగా పరిగణిస్తారు). భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ మహిళల హక్కులు మరియు కార్మికుల హక్కుల కోసం కూడా వాదించారు.స్వతంత్ర భారతదేశపు తొలి న్యాయ, న్యాయ మంత్రిగా గుర్తింపు పొందిన అంబేద్కర్, భారత గణతంత్ర భావనను నిర్మించడంలో చేసిన కృషి అపారమైనది. దేశానికి ఆయన చేసిన కృషి మరియు సేవను గౌరవించటానికి, ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 న ఆయన పుట్టినరోజును జరుపుకుంటారు.అంబేద్కర్ న్యాయశాస్త్రం మరియు ఆర్థిక శాస్త్రాలలో తెలివైన విద్యార్థి మరియు అభ్యాసకుడు. ఆయన కొలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ రెండింటి నుండి ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్ డిగ్రీలను పొందారు. భారత రాష్ట్రాన్ని పురాతన నమ్మకాలు మరియు ఆలోచనల నుండి విముక్తి చేయడానికి ఆయన ఆర్థిక శాస్త్రంలో తనకున్న బలమైన పట్టును ఉపయోగించారు. అంటరానివారికి ప్రత్యేక నియోజకవర్గాలను సృష్టించే భావనను ఆయన వ్యతిరేకించారు మరియు అందరికీ సమాన హక్కులను సమర్థించారు.బ్రాహ్మణేతర వర్గాల ప్రజలతో కూడిన " సామాజిక బహిష్కృత కులాల " లో విద్యను ప్రోత్సహించడానికి ఆయన బహిష్కృత హితకారిణి సభను స్థాపించారు . అణగారిన వర్గాల గురించి మరింత రాయడానికి ఆయన ఐదు పత్రికలను – మూక్నాయక్, బహిష్కృత భారత్, సమత, జనతా మరియు ప్రబుద్ధ భారత్ – ప్రవేశపెట్టారు.బ్రిటిష్ వారు సూచించిన విధంగా వెనుకబడిన తరగతుల ప్రజలకు ప్రత్యేక నియోజకవర్గాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. సుదీర్ఘ చర్చల తరువాత, వెనుకబడిన తరగతుల తరపున అంబేద్కర్ మరియు ఇతర హిందూ వర్గాల తరపున కాంగ్రెస్ కార్యకర్త మదన్ మోహన్ మాలవ్య మధ్య ఒక ఒప్పందం కుదిరింది. పూనా ఒప్పందం అని పిలువబడే ఈ ఒప్పందం, బ్రిటిష్ ప్రభుత్వం సూచించిన విధంగా 71 సీట్లకు వ్యతిరేకంగా శాసనసభలో అణగారిన తరగతి ప్రజలకు 148 సీట్లు పొందేందుకు వీలు కల్పించింది. ఈ అణగారిన తరగతి తరువాత భారత రాజ్యాంగంలో " షెడ్యూల్డ్ కులం " మరియు " షెడ్యూల్డ్ తెగ "గా గుర్తించబడింది.బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందిన తరువాత, అంబేద్కర్ మొదటి న్యాయ మరియు న్యాయ మంత్రిగా ఉండటానికి



ఆహ్వానించబడ్డారు, ఆ ప్రతిపాదనను ఆయన అంగీకరించారు. తరువాత భారతదేశపు మొదటి రాజ్యాంగాన్ని రూపొందించడానికి ఆయన నియమించబడ్డారు, దానికి ఆయన కట్టుబడి ఉన్నారు, అందువలన భారత రాజ్యాంగం ఉనికిలోకి వచ్చింది.డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విద్యార్హతలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తి, విద్య మరియు రాజకీయ రంగాలలో గణనీయమైన కృషి చేశారు. ముంబైలోని ఎల్ఫిన్‌స్టోన్ కళాశాల, యుకెలోని లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ మరియు యుఎస్ఎలోని కొలంబియా విశ్వవిద్యాలయం వంటి ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థల నుండి ఆయన విద్యను పొందారు. విదేశీ విశ్వవిద్యాలయం నుండి ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్ పొందిన మొదటి భారతీయుడు కావడం ఆయన సాధించిన అత్యంత ముఖ్యమైన విద్యా విజయాలలో ఒకటి. అంతేకాకుండా, ఆయన ముంబైలోని ప్రభుత్వ న్యాయ కళాశాలకు రెండు సంవత్సరాలు ప్రిన్సిపాల్‌గా కూడా పనిచేశారు, అక్కడ ఆయన తన పదవిని నిమ్న కుల విద్యార్థుల హక్కుల కోసం వాదించడానికి ఉపయోగించారు. అంబేద్కర్ న్యాయశాస్త్రం మరియు ఆర్థిక శాస్త్రాలలో తెలివైన విద్యార్థి మరియు అభ్యాసకుడు. ఆయన కొలంబియా విశ్వవిద్యాలయం మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ రెండింటి నుండి ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్ డిగ్రీలను పొందారు. భారత రాష్ట్రాన్ని పురాతన నమ్మకాలు మరియు ఆలోచనల నుండి విముక్తి చేయడానికి ఆయన ఆర్థిక శాస్త్రంలో తనకున్న బలమైన పట్టును ఉపయోగించారు. అంటరానివారికి ప్రత్యేక నియోజకవర్గాలను సృష్టించే భావనను ఆయన వ్యతిరేకించారు మరియు అందరికీ సమాన హక్కులను సమర్థించారు.బ్రాహ్మణేతర వర్గాల ప్రజలతో కూడిన " సామాజిక బహిష్కృత కులాల " లో విద్యను ప్రోత్సహించడానికి ఆయన బహిష్కృత హితకారిణి సభను స్థాపించారు . అణగారిన వర్గాల గురించి మరింత రాయడానికి ఆయన ఐదు పత్రికలను – మూక్నాయక్, బహిష్కృత భారత్, సమత, జనతా మరియు ప్రబుద్ధ భారత్ – ప్రవేశపెట్టారు.బ్రిటిష్ వారు సూచించిన విధంగా వెనుకబడిన తరగతుల ప్రజలకు ప్రత్యేక నియోజకవర్గాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. సుదీర్ఘ చర్చల తరువాత, వెనుకబడిన తరగతుల తరపున అంబేద్కర్ మరియు ఇతర హిందూ వర్గాల తరపున కాంగ్రెస్ కార్యకర్త మదన్ మోహన్ మాలవ్య మధ్య ఒక ఒప్పందం కుదిరింది. పూనా ఒప్పందం అని పిలువబడే ఈ ఒప్పందం, బ్రిటిష్ ప్రభుత్వం సూచించిన విధంగా 71 సీట్లకు వ్యతిరేకంగా శాసనసభలో అణగారిన తరగతి ప్రజలకు 148 సీట్లు పొందేందుకు వీలు కల్పించింది. ఈ అణగారిన తరగతి తరువాత భారత రాజ్యాంగంలో " షెడ్యూల్డ్ కులం " మరియు " షెడ్యూల్డ్ తెగ "గా గుర్తించబడింది.బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందిన తరువాత, అంబేద్కర్ మొదటి న్యాయ మరియు న్యాయ మంత్రిగా ఉండటానికి ఆహ్వానించబడ్డారు, ఆ ప్రతిపాదనను ఆయన అంగీకరించారు. తరువాత భారతదేశపు మొదటి రాజ్యాంగాన్ని రూపొందించడానికి ఆయన నియమించబడ్డారు, దానికి ఆయన కట్టుబడి ఉన్నారు, అందువలన భారత రాజ్యాంగం ఉనికిలోకి వచ్చింది.డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విద్యార్హతలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తి, విద్య మరియు రాజకీయ రంగాలలో గణనీయమైన కృషి చేశారు. ముంబైలోని ఎల్ఫిన్‌స్టోన్ కళాశాల, యుకెలోని లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ మరియు యుఎస్ఎలోని కొలంబియా విశ్వవిద్యాలయం వంటి ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థల నుండి ఆయన విద్యను పొందారు. విదేశీ విశ్వవిద్యాలయం నుండి ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్ పొందిన మొదటి భారతీయుడు కావడం ఆయన సాధించిన అత్యంత ముఖ్యమైన విద్యా విజయాలలో ఒకటి. అంతేకాకుండా, ఆయన ముంబైలోని ప్రభుత్వ న్యాయ కళాశాలకు రెండు సంవత్సరాలు ప్రిన్సిపాల్‌గా కూడా పనిచేశారు, అక్కడ ఆయన తన పదవిని నిమ్న కుల విద్యార్థుల హక్కుల కోసం వాదించడానికి ఉపయోగించారు.

**అడ్డ సతీష్**
**సమాచార హక్కు రక్షణ చట్టం సామాజిక కార్యకర్త**

## అంబేద్కర్ కలలుగన్న సమాజాన్నినిర్మిద్దాంఐక్యత ఫౌండేషన్ చైర్మన్ & టాస్క్ సీ.ఓ.ఓ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**కల్వకుర్తిఏప్రిల్ 14 తరంగాలు ప్రతినిధి**
కల్వకుర్తి మండలం గుండూరు గ్రామంలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆ మహనీయునికి విగ్రహానికి పూలమాలవేసినివాళు లర్పించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వంతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా, ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన భారతరత్న అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆమహానుభావుని దేశసేవను స్మరించుకుందామని, బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని,అంబేద్కర్



కలలుగన్న సమాజాన్ని నిర్మించుకుందామని తెలియజేశారు. అలాగే గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలో నిర్మాణంలో ఉన్న చెన్నకేశవస్వామి దేవాలయంతో పాటు ఎంతో పురాతనమైన ప్రాముఖ్యత కలిగిన శివాలయాన్ని సందర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దేవాలయాల పునర్నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని ప్రాముఖ్యత కలిగిన పురాతన దేవాలయాల చరిత్ర ముందుతరాలకు తెలిపేలపు నర్పించుకుందామని సందర్భంగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కిష్టారెడ్డి, వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య, స్థానిక నాయకులు భరత్ రెడ్డి, సత్యనారాయణ, వెంకటరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, నాగేందర్, మహేష్, నరసింహ,శేఖర్, పర్షరాములు, చెన్నయ్య, బండిలక్మయ్య, యుగంధర్, కుమార్, ప్రసాద్, పండు, సతీష్, శ్రీశైలం,సూర్యకుమార్ లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**గణపురం ఏప్రిల్ 14 తరంగాలు:**
గణపురం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఊర నవీన్ రావు చెల్పూర్ లోని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నవీన్ రావు మాట్లాడుతూ మాట్లాడుతూ1990 లో భారతీయ జనతా పార్టీ మద్దతుతో ఉన్న ప్రభుత్వం ద్వారా భారత దేశ సామజిక నిర్మాణాన్ని రూపుదిద్దడంలో అద్వితీయ పాత్రను పోషించిన అంబేద్కర్ కు అత్యున్నత భారతరత్న పురస్కారాన్ని ప్రధానం చేసిందని అటల్



బిహారీ వాజపేయి నాయకత్వంలో భారత పార్లమెంట్ సెంట్రల్ హాల్లో 1990 ఏప్రిల్ 12న డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ప్రతిష్టించి ప్రజాస్వామ్యంలో మహెూన్నత వ్యక్తిని మహెూన్నతంగా గౌరవించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య మండల సీనియర్ నాయకులు సిరికొండ రామారావు, సమ్మయ్య, భూత్ అధ్యక్షులు రాజశేఖర్,సతీష్,కాశెట్టి సాయి, జిల్లా దేవేందర్ రాజు రాజశేఖర్ జస్వంత్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత
# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు




**-ఎమ్మార్పియస్ ఓసి, ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో..**
**-సామజిక న్యాయం అంటే సమాన పంపిణినే అని సూచించిన మహనీయ అంబేద్కర్ మార్గంలోనే ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నాం**
**-భవిష్యత్లో సబ్బండ వర్గాల సమస్యల సాధనకై ముందుకు సాగుతాం**

**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 14(తరంగాలు):** పీడిత వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని భువనగిరి - మోత్కూర్ మెయిన్ రోడ్డు వద్ద అంబేద్కర్ చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మార్పియస్, ఓసీ, ఎస్సీ, ఎస్టీ,బీసి మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు - ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరాని వారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు.ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని భారత దేశానికి అందించారని అన్నారు. ఉన్నతాధికార హోదాలు, ధనార్జన ఆయన కాళ్లకు బంధనాలు వేయలేకపోయాయని చెప్పారు. ఎన్నో ఉన్నత పదవులను సైతం తృణప్రాయంగా త్యజించి తన జీవితాన్ని దళిత జాతుల ఉన్నతికి అంకితం చేసిన మహనీయుడు అని కొనియాడారు. భారతదేశ ప్రథమ న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ రచన సంఘం అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు లభించడానికి, చట్టం ముందు అందరూ సమానులేనని చాటడానికి, అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి ఆయన చేసిన కృషి మూల కారణమని పేర్కొన్నారు. తరతరాలుగా మతం పేరుతో బూజు పట్టిన భావాలతో తోటి వారిని ముఖ్యంగా మహిళలను విచక్షణకు, అవమానాలకు, అన్యాయానికి, అత్యాచారాలకు గురి చేస్తున్న వ్యవస్థపై పోరాటంలో భాగంగా ఆయన హిందూ కోడ్ బిల్లును రూపొందించారన్నారు.సామాజిక రుగ్మతలకు, మూఢ విశ్వాసాలకు కట్టుబడిన జాతిని విముక్తం చేసి ఆధునికత దిశగా సంస్కరణలు, శాసన బద్ధం చేయనీయకుండా ఎదురైన వ్యతిరేకతకు నిరసనగా మహిళ హొాందుకోడ్ బిల్లు కోసం ఆయన కేంద్ర మంత్రివర్గం నుంచి వైదొలిగారని చెప్పారు. అంబేద్కర్ కోరింది ప్రజాస్వామిక పంథా, ఆశించింది ఆర్థిక సామాజిక రాజకీయ సమానత్వం అన్నారు. నైతిక విలువలతో కూడిన శాంతియుత ప్రజాజీవనం స్వతంత్ర సమానత్వం ప్రాతిపాదికలుగా భారతీయ సమాజాన్ని పునర్ నిర్మించాలన్నదే ఆశయమని అన్నారు.అంబేద్కర్ జీవితం సమకాలిక సమాజానికి, ముఖ్యంగా యువతరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహనీయుడు అంబేద్కర్ సూచించిన సామాజిక న్యాయం అంటే సమాన పంపిణి అనే సూత్రంతోనే ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో 30 ఏండ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసి ఎస్సీలలోని అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం సమాన అవకాశాలు అందడం కోసం సమాజంలోని అన్ని వర్గాల ప్రజల మద్దతుతో ఎస్సీ వర్గీకరణ చట్టం సాధించామని అన్నారు. మహనీయ అంబేద్కర్ జయంతి రోజే ఎస్సీ వర్గీకరణ జీవో రావడం దళిత వర్గాల్లో వెలుగులు ప్రసాదించే రోజుగా భావిస్తున్నామని అన్నారు. భవిష్యత్లో కూడా సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలపై డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ మార్గంలో పోరాడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్, ఓసీ ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ సంఘాల నాయకులు ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల ఇంచార్జీ మందుల లింగ స్వామి మాదిగ, బోడ స్వామి మాల,గట్టు రాములు మాదిగ, రంగా స్వామి గౌడ్, గట్టు శంకర్ మాదిగ,యం డీ శానూర్,గట్టు శేఖర్ మాదిగ, రమణ రెడ్డి, మంద చంద్రయ్య మాదిగ,శ్రీనివాస చారి, గట్టు జ్ఞానేశ్వర్ మాదిగ, మందుల విజయ్ మాదిగ, శిగ మల్లేష్ గౌడ్, భట్టు సైదులు మాదిగ, కందుల మల్లేష్ మాదిగ, సుంచు స్వామి మాదిగ,ఇంద్రపల్లి కళ్యాణ్ బైండ్ల, సూరరం మహేష్ మాదిగ, జర్నలిస్ట్ లు దబ్బేటి దయానంద్ గౌడ్ ,చెరుకు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు దడిపల్లి వెంకన్న,మందుల శ్రీధర్ మాదిగ, జామ కరుణాకర్ మాదిగ, వరికిప్పల కృష్ణ మాదిగ, వనం రవి, కదిరే ఎల్లా స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తుంది




**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు**

**ఐనవోలు, ఏప్రిల్ 14, తరంగాలు:** అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తుందని మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు అన్నారు.సోమవారం బాబా సాహెబ్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు బిజెపి పార్టీ అధ్యక్షులు మాదాసు ప్రణయ్ ఆధ్వర్యంలో ఐనవోలు మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం డా బీఆర్ అంబేద్కర్ కృషిని,గౌరవించుకుంటూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని అంబేద్కర్ చిత్రపటాన్ని పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో పెట్టడం జరిగిందని అన్నారు.అంబేద్కర్ జీవితానికి సంబంధించిన 5 ముఖ్యమైన ప్రదేశాలను బిజెపి ప్రభుత్వం 'పంచతీర్థాలుగా' వాటిని చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యత ఉన్న ప్రదేశాలుగా తీర్చిదిద్ది దేశ ప్రజలంతా ఆ ప్రాంతాలను సందర్శించి నివాళు లర్పించే విధంగా అభివృద్ధి చేశామని బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోందని నరేంద్ర మోడీ నేతృత్వంలో అంబేద్కర్ ఆశయస్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తోందని ఆ మహనీయుడి ఆశయ సాధన కోసం బిజెపి పునరంకితమై పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్చన పెల్లి శ్రీ రామ్ భూపాల్ రావు,బిజెపి వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి,జిల్లా కోశాధికారి బొల్లంపల్లి మహేశ్వర్ గౌడ్, సీనియర్ నాయకులు ఆడేపు భాస్కర్, దండు కిషన్ , మాజీ ఉపసర్పంచ్ రాజిరెడ్డి,తాళ్లపల్లి లలిత, ప్రభాకర్ పటేల్, రవితేజ గౌడ్,యువమోర్చా మండల అధ్యక్షులు కల్లెం విజయ్ గౌడ్, కట్కూరి రమేష్, నరిగ రాజేష్,జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు బరిగల శ్రీకాంత్,బర్ల నవీన్,అఖిల్, ఆనందం, స్థానిక నాయకులు, అమరావది నాగరాజ్ , ప్రసాద్,పులి సాగర్,అనిల్ గౌడ్,యుగంధర్ రావు,రమేష్, ప్రసాద్ , దేవేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి

**నివాళులు అర్పించిన బూడిద బిక్షమయ్య గౌడ్**



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ బిఆర్ఎస్ భవన్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించినారు. వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అకాల వర్షానికి నష్టపోయిన రైతుల పంట పొలాలను పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య




**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని కొరటికల్ రేగులకుంట రెవెన్యూ పరిధిలో ఆదివారం కురిసిన అకాల వడగళ్ల వర్షానికి మామిడి పంట నష్టపోయిన సామ లక్ష్మా రెడ్డి తోటను,వరి పంట నష్టపోయిన మధుగాని అంజయ్య రైతు వరి పొలాలను పరిశీలించి ఇంకా ఎవరైన నష్టపోయిన రైతులు ఉంటే వారి పంట పొలాలను పరిశీలించి పంట నష్ట వివరాలను సేకరించి రిపోర్ట్ ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. బాధిత రైతులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య . వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి, తాజా మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, మండల నాయకులు బాషబోయిన పాపయ్య , మామిడి మోహన్ రెడ్డి,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాల్వపల్లిలో కనకదుర్గమ్మ బోడ్రాయి కంఠమహేశ్వరస్వామీ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సింగారం గ్రామ పంచాయతీ మధిర కాల్వపల్లి గ్రామంలో కనక దుర్గమ్మ , బోడ్రాయి, కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ఉత్సవమూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటి చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం),మోటాకొండూర్ మండల కేంద్రాల్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్,ఎల్లముల శ్రీధర్ రెడ్డిలు అధ్యక్షతన అంబేద్కర్ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా తుమ్మల మురళీధర్ రెడ్డి,రచ్చ శ్రీనివాస్లు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయం కోసం భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని ఎస్సీలా ఏ బి సి డి వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫోక్ పర్సన్ బొబ్బలి ఇంద్రారెడ్డి జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి బండారి సత్యనారాయణ బీజేవైఎం జిల్లా కార్యదర్శి దయ్యాల కుమారస్వామి ఎస్సీ మోర్చా మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు మేడి సాగర్ గజ్జల మధు బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షులు పైల ప్రశాంత్ భూత అధ్యక్షులు లోడ్ వెంకటయ్య బిజెపి నాయకులు గడ్డం స్వామి దేవరపల్లి గణేష్ రెడ్డి డాక్టర్ రాజు పరకాల రాంబాబు ఎలిమినేటి రమేష్ బీజేవైఎం నాయకులు బండారు సాయి బొజ్జ పవన్,మోటాకొండూర్ మండల నాయకులు బైరపాక స్వామి, చంద్రశేఖర్, గాజుల బాలరాజు, ఆలేటి నాగరాజు,పల్లా జితేందర్ రెడ్డి, భూమాండ్ల సతీష్, సుల్తాన్ మహేందర్, రేగు మల్లేశం, రేగు ఉపేందర్, భూమాండ్ల మురళి, పూర్మ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 జయంతి



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 14(తరంగాలు):** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంజ మహేష్ మాదిగ, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికీ పూలమాల వేసి ఘనంగా నివాళులు

### అర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తిర్మలాపూర్ గ్రామంలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి తన సొంత గ్రామం తిర్మలాపూర్ లో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. రేపటి బావి భారత పౌరులు విద్యార్థులు, యువకులు అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తూ మన దేశ అభివృద్ధికి పాటుపడాలని భారత రాజ్యాంగ విలువలను కాపాడాలని ప్రతీ ఒక్కరము దానిని గౌరవించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,మాజీ ఉప సర్పంచ్,మాజీ వార్డ్ మెంబెర్స్, అంగన్వాడీ టీచర్స్, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశవర్కర్, యువకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎస్ ఈ సుదీర్ కుమార్





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక విద్యుత్ కార్యాలయంలో సోమవారం రోజున రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఎస్ ఈ ఆపరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సుధీర్ కుమార్, డి ఈ ఈ ఆపరేషన్ భువనగిరి సంఘం వెంకటేశ్వర్లు, డి ఈ ఈ ఎమ్ అండ్ పి యాదాద్రి విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా ఎస్ ఈ, ఆపరేషన్ జిల్లా ఆర్ సుదీర్ కుమార్,డి ఈ ఆపరేషన్ భువనగిరి సంఘం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పనిచేయాలని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. అనంతరం తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్ టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రెసిడెంట్ ఎం ఆర్.రవీందర్, ప్రధాన కార్యదర్శి బొట్ల రాజేశ్వర్ మాట్లాడుతూ గొప్ప మహనీయుడు వారిని స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డివిజన్ కమిటీ, చౌటుప్పల్ డివిజన్ కమిటీ,1104 యూనియన్, 327 యూనియన్, బి సి అసోసియేషన్,మరియు విద్యుత్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## కులవివక్ష అంటరానితనంపై ప్రతిఘటన

# పోరాటాలు చేయడమే అంబేద్కర్ మార్గం

### అరూరి కుమార్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి

**వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 14, (తరంగాలు)** వరంగల్ కాశిబుగ్గ జంక్షన్లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కాశిబుగ్గ జంక్షన్ లోని అంబేద్కర్ విగ్రహానికి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్,జిల్లా నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి అరూరి కుమార్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి విజ్ఞానయోధుడు దేశంలో అంటరానితనం రూపుమాపి కుల నిర్మూలనకు బాటలు వేసి పరిపాలన సౌలభ్యం కోసం భారతదేశానికి రాజ్యాంగం రచించిన మహానేత అని ప్రేక్ష అంటరానితనం పైన ప్రజలను చైతన్య పరచడమే గాక ప్రతిఘటన పోరాటాలు నడిపాడని,అంబేద్కర్ ఆలోచనను ప్రజలలోనికి తీసుకెళ్లే అవకాశం ఉంటుందని అదే బాటలో కెవిపిఎస్ కుల వివక్షపై ప్రతిఘటన కార్యక్రమాలు చేయబోతుందని,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్టు అడుక్కుంటే వచ్చేది బిక్షం పోరాడితే వచ్చేది హక్కు కాబట్టి ప్రజలందరూ చైతన్యమై హక్కుల కోసం పోరాడాలని,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన




విధానం మహనీయులు చూయించిన పోరాటాల మార్గం కొనసాగిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు పేద ప్రజల హక్కులు ఆరోగ్యం కాపాడాలని ముఖ్యంగా మనువాదుల చర నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కుల వివక్ష అంటరానితనం కు వ్యతిరేకంగా సామాజిక పోరాటాలు కొనసాగించాలని అప్పుడే అంబేద్కర్ కి నిజమైన నివాళి రాబోయే కాలంలో సామాజిక ఆర్థిక సమానత్వంపై కులవివక్షరూపాలపై ప్రజలను చైతన్యం చేస్తూ కులవ్యక్ష అంటరానితనం పోయిన కెవిపిఎస్ ఆధ్వర్యంలో ప్రతిఘటన పోరాటాలు నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఊసిల్ల కుమార్,జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల ఉదయ్ కుమార్,కొంగర వరుణ్ కుమార్,మాదాసు వీరస్వామి, దరిపెల్లి కుమారస్వామి, ప్రశాంత్,రాజు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్ల గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### పండ్లు పంపిణీ చేసిన బహుజన నాయకులు

**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో డా బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి వారిని స్మరించుకున్నారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ అంటరానితనం సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాటా కోసం, సామాజిక న్యాయం కోసం, తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు కొనియాడారు భారత రత్న, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి వారందించిన కృషిని స్మరించుకున్నారు. భారత దేశ





స్వపరిపాలన ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని తీర్చిదిద్దారని పల్లెర్ల ప్రజలు పేర్కొన్నారు. అనంతరం గ్రామ ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ తండ నర్సింహా గౌడ్, సెక్రటరీ ఇంజ నరేష్, కారోబార్ నోముల స్వామి, గుర్రం మల్లేష్ ,సురేష్, అంబోజు రాములు, పొడుగు వెంకటేష్, ఏలూరి వెంకటేష్ మేడి యాదయ్య మల్లయ్య, మేడి శ్రీనివాస్,లోడి స్వామి, నోముల మదార్,మేడి చంద్రయ్య,వంగపల్లి స్వామి, వెంకటయ్య అర్జున్, కొమ్ము రాజు,వస్తుపుల నరేష్, నర్సింగరావు, వస్తుపుల మల్లేష్, మేడి స్వామి ,షేక్ అజీజ్, మేడి స్వామి మౌర్య,వస్తుపుల సాయి కిరణ్,మేడి చరణ్, కొమ్ము అజయ్, ఏడ్ల హరికృష్ణ, అనిల్, భాను ప్రసాద్, చందు,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో

# బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**కేసముద్రం, ఏప్రిల్ 14, (తరంగాలు)** భారతీయ జనత పార్టీ జాతీయ మరియు రాష్ట్ర శాఖల ఆదేశాలమేరకు రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పునుతల రమేష్ అధ్యక్షతన అంబేద్కర్ జయంతి ఉత్సవాల కేసముద్రం మండల కన్వినర్ పూర్ణకంటి భాస్కర్, కో- కన్వినర్ బెజ్జం సురేష్ ల ఆద్వర్యంలో ఆదివారం రాత్రి కేసముద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి జలాభిషేకం చేసి పరిసరాలను శుభ్రపరిచి, కొవ్వత్తులు వెలిగించి నివాళులు అర్పిచారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వర చారి భువనగిరి ఉపేందర్ కొండ్రెడ్డి వీరారెడ్డి సింగంశెట్టి మధు బొల్లోజు వీరన్న చక్రధర్ రవీందర్ రెడ్డి రోజ్జోజు వీరభద్ర చారి బొద్దుల సతీష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉదయం అంబేద్కర్ సంఘం కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు వల్లందాసు రవి మండల కార్యవర్గం ఆద్వర్యంలో నిర్విహిచిన అంబేద్కర్ జయంతి ఉత్సవలలో మొదటగా భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లోని రాజ్యంగ పీఠికను కార్యక్రామానికి విచ్చేసిన అందరిచే సముహికముగా పఠింపచేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాలు,బహుజన సంఘాలు,కుల సంఘాలు, ఇతర స్వచ్ఛంద సేవ సంస్థలు , జాతీయ ,ప్రాంతీయ రాజకీయ పార్టీల నాయకులచే నిర్వహించిన మాలర్పణ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు,బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పునుతల రమేష్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు తుంపిళ్ళ శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల నరసింహ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ వెంకటాచారి,బోగోజు నాగేశ్వరచారి,గాంధీ వెంకట్



రెడ్డి అంబేద్కర్ జయంతి ఉత్సవాల కేసముద్రం మండల కన్వినర్ పూర్ణకంటి భాస్కర్ , కో – కన్వినర్ బెజ్జం ఓలందాస్, నగేష్ ,మంగిశెట్టి నాగయ్య, నాగబోయిన చంద్రకళ, చెలిగొల్ల వెంకన్న ,మల్యాల రాములు ,పోలేపల్లి సంపత్ రెడ్డి పలువురు మాలర్పణ చేసి, ఘననివాళి అర్పించారు. ఈ సందర్భముగా బిజెపి జిల్లా అద్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు మాటాడుతూ మహనీయుడు అంబేద్కర్ సూచించిన మార్గంలో నడుద్దామని, ఆయన ఈ దేశానికి చేసిన సేవలను గుర్తుచేస్తూ భారత రాజ్యాంగ నిర్మాతగా,స్వంతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా,స్వాతంత్రోద్యమ వీరుడిగా, ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని గుర్తుచేసారు. అనునిత్యం ఆయనను మనం స్మరించుకోవాలని అన్నారు. వారు చెప్పినట్టు ఎప్పుడూ అప్రమత్తులై,విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే జాతి బాగుపడుతుందని అంబేద్కర్ అన్నారని గుర్తు చేసారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు తుంపిళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా వెనుకబడిన తరగతుల, జాతుల , బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి,వారిలో



ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని, అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని ఉద్ఘాటించారు. అలాగే మన భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా అవతరిచడంలో గౌరవ అంబేద్కర్ కృషి అమోఘమని కొనియాడారు. ఈదేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని ,అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పోరాడారని అన్నారు .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆమహానుభావుడు ఈ దేశానికి చేసినసేవను స్మరించుకుంటూ, దళిత, బహుజన అభ్యుదయానికి అందరం పునరంకితమవుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్స రవీందర్ గౌడ్ ,బొల్లోజు వీరన్న ,కంచు సురేందర్, జాటోత్ నరేష్, రుజ్జుజు వీరం భద్రాచరి తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# పేదవాడి గొంతుక భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్





**-ఆర్థిక,సామాజిక,రాజకీయ స్వేచ్ఛ హక్కుల కోసం పోరాడి సాధించిన మహోన్నతమైన వ్యక్తి**

**-ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్.**

**-భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మహబూబాబాద్ పట్టణంలో ఘనంగా జరిగాయి ఉదయం కోర్టు సెంటర్లో ఉన్న బి.ఆర్ అంబేద్కర్ విగ్రహనికి ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు,**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 14 తరంగాలు:** అనంతరం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూలు కులాలు, ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, విశిష్ట అతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా మహోన్నతమైన భారత రాజ్యాంగాన్ని రచించి అందించిన గొప్ప వ్యక్తి మానవతావాది పేదవాడి గొంతుక డాక్టర్ బి.ఆర్



అంబేద్కర్ అని అన్నారు, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు, ఆయన రచనల ద్వారా భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో భారత దేశ చరిత్రలో పెను విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిన అంబేద్కర్ అందరివారు అని అన్నారు,విశిష్ట అతిధి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారు పనిచేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ దామాషా ప్రకారం వారి వారికి రిజర్వేషన్లను కేటాయించడం జరిగిందని అన్నారు తద్వారా ఎవరికి అన్యాయం జరగకుండా ఉంటుందని తెలిపారు, గతంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దేశ రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేశాయని తెలిపారు,బహుజనులు అందరూ సమిష్టిగా ఉండి విద్య ఉపాధి వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన కోరారు, వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం నిధులు స్థలం కేటాయించాలని సూచించారు,

అనంతరం కులాంతర వివాహాలు చేసుకున్న భాగ్యశ్రీ, రాజేశ్వరి, స్వాతి, జ్యోతి దంపతులకు 2 లక్షల 50 వేల చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందించారు,

ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి, గద్దె రామనరసయ్య, మెరుగు రవీందర్ గౌడ్ బృందాలు బహుజన, అంబేద్కర్పై పాటలు పాడారు, బి .ఆర్ అంబేద్కర్ బర్త్ డే కేక్ కట్ చేసారు,ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, ఎస్ డబ్ల్యు ఓ శివ భాస్కర్, డీఎస్పీ తిరుపతిరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, కామా సంజీవరావు, పిల్లి సుధాకర్, గుగులోతు కిషన్ నాయక్, పరికి పండ్ల అశోక్, గుగ్గిళ్ళ పిరయ్య, కొండ్ర ఎల్లయ్య, తప్పెట్ల వీరన్న, సామేలు, దుడ్డేల రామ్మూర్తి, ఇనుగుర్తి సుధాకర్, పొన్నాల యుగేందర్, రామకృష్ణ, మంద శశి, బొడ్డు పెల్లి ఉపేందర్, మందుల రఘు, పడిశాల వెంకన్న, చిరంజీవి, పట్ల మధు, సోమారపు వీరస్వామి, ఆంగోతు చందూలాల్, బోడ లక్ష్మణ్ నాయక్, రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, బానోతు హుస్సేన్ నాయక్, నాసర్, భీమా నాయక్, చిత్తాల సోమన్న, విజయలక్ష్మి, మీసాల సురేష్, చిట్టిమల్ల మహేష్, సురేష్, డాక్టర్ వివేక్, సిహెచ్ రాధా, పులి శ్రీను, మందుల మహేందర్, మునిగంటి వెంకన్న, కుర్ర మహేష్, యశోద భాస్కర్, మదన్ గోపాల్ లోయ, జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా, 134వ అంబేద్కర్ జయంతి వేడుకలు



**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 14,(తరంగాలు ):** మండలం లోని తిమ్మంపేట గ్రామంలో నియోజకవర్గ శాసనసభ సభ్యులు కడియం శ్రీహరి ఆదేశాల మేరకుతిమ్మంపేట గ్రామంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల్లో భాగంగా జై బాపు,జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహోన్నతమైన భారత రాజ్యాంగాన్ని అందించి, ఈ దేశంలోని అట్టడుగు, బడుగు, బలహీన వర్గాల జాతులకు,గుర్తింపును అందించిన ఘనత బాబాసాహెబ్ అంబేద్కర్ గారిదని,రాజులు ఎక్కడో పుట్టరు,బ్యాలెట్ బాక్స్ లలో నుండే పుడతారంటూ,ప్రతి వయోజనుడికి ఓటు హక్కును కల్పించి, ఈ దేశానికి రాజులనందించే ఘనత, మనం వేసే, ఓటు హక్కు ద్వారాలి కల్పించింది బాబా సాహెబ్ అంబేద్కర్ గవిద్యా, ఉద్యోగం, ఉపాధి, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లతో పాటు, బీసీలకు రిజర్వేషన్లు కల్పించింది, బాబా సాహెబ్ అంబేద్కర్ తను రచించిన రాజ్యాంగం ప్రపంచానికే దిక్సూచిగా మారిందంటూ,



కొనియాడారు. వంటింటికి పరిమితమైన ఒక స్త్రీ మూర్తి ఈరోజు స్వేచ్ఛగా, అన్ని రంగాల్లో పురుషులతో పాటు, పోటీపడుతూ, సమానత్వాన్ని, పంచుకుంటూ, పోవడమే గాక, మన దేశానికి మహిళా ప్రధానిగా,మన దేశంలో ప్రథమ పౌరురాలైన రాష్ట్రపతి గాగుర్తించబడుతున్నారు, అంటే, దానికి కారణం బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే అంటూకొనియాడారు. ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ, దేశంలోని, యువత, దేశం కోసం, అసమానతలు లేని, సమాజం కోసం పాటుపడాలని, కుల మతాలకు అతీతంగా,మహానీయుల ఆశయసాధనలో,ప్రతిఒక్కరూ,భాగస్వామ్యం కావాలని, పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా, అహింస, సత్యాగ్రహం లను, ఆయుధంగా ధరించి, వాటిని అనుసరించి బాపూజీ , ఈ దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకురావడంలో, ప్రముఖమైన పాత్ర వహించారనిలి, గుర్తు చేశారు,కానీ, ఈ రోజుల్లో,కొన్ని రాజకీయ పార్టీలుప్రజల మధ్య విభేదాలను సృష్టిస్తూ, మతవిద్వేషాలను రెచ్చగొడుతూ,ప్రజల మధ్య వైరుధ్యాలను సృష్టిస్తూ, పబ్బం గడుపుతున్నారని, ప్రజలను ఇబ్బందులకు, గురి చేస్తున్న, కొన్ని కార్పొరేట్ పార్టీల సిద్ధాంతాలను, గుర్తించి, వాటిని ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ మంద మల్లేష్ ,ఎమ్మార్పీఎస్ నాయకులు గొట్టే శంకర్ , జోగు స్వామి , కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సింగిరెడ్డి శేఖర్ , సీనియర్ నాయకులు మల్లం రాజమౌళి , తాళ్ల పెల్లి మల్లయ్య , మల్లం రాజమౌళి , ఇందిరమ్మ కమిటీ సభ్యులు తాళ్లపల్లి వసంత , ఆరె ఆగన్న , గాదే వెంకటరత్నం , కుంభోజి శ్రీనివాస్ , ఇల్లందుల అశోక్ , యూత్ నాయకులు మండల రాకేష్ , మరపాక అశోక్ , మన కాలనీ యువత సభ్యులు పులి వర్ధన్, గొట్టే చందు తదితరులు పాల్గొన్నారు..

## దిన శరణ్య స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**పాల్గొన్న ప్రభుత్వ విప్, రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్**




**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 14(తరంగాలు):** దిన శరణ్య స్వచ్ఛంద సేవ సంస్థ ఫౌండర్ చింతల సాయిబాబా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ,రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి మరియు నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం సోమవారం రోజున డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బొమ్మల రామార%శీ% మండల ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎంపిఓ, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతువేదికలో భూభారతీ కార్యక్రమం




**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం సోమవారం రోజున మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి కార్యక్రమాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ప్రారంభించిన కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) మండల వ్యవసాయ అధికారి బి పూజ,ఆత్మకూరు(ఎం)మండల వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# అకాల వర్షంతో నష్టపోయిన రైతులను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శారాజిపేట , టంగుటూరుతో పాటు పలు గ్రామాలలో కురిసిన అకాల వర్షాల వల్ల వరి పంటలు , మామిడి, సపోటా తోటలను,కూలిన ఇళ్లను సందర్శించి నష్టపోయిన రైతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకి ఫోన్ చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. సంబంధిత



అధికారులకు ప్రత్యేక దృష్టితో ప్రతి రైతు యొక్క నష్టపోయిన పంటను ,తోటలను నష్టం అంచనా వేయాలని



ఆదేశాలిచ్చారు. కౌలు తీసుకుని వ్యవసాయం చేసిన రైతులు కన్నీరు మున్నీరవుతుంటే బీర్ల అయిలయ్య ఓదార్చారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసానిచ్చరు.

## రైల్వే ఎంప్లాయిస్ ఎస్సీ ఎస్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 14 తరంగాలు:** మహబూబాబాద్ ఆల్ ఇండియా రైల్వే ఎస్సీ, ఎస్టీ సంఘం ఆధ్వర్యంలో రైల్వే ఆఫీస్ ప్రాంగణంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ పీవే వర్క్ ఓఎస్ ఆఫీసు సూపర్డెంట్ బాదావత్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం వారి హక్కుల కోసం రిజర్వేషన్ల కోసం తన జీవితాన్ని లెక్కచేయకుండా తన కుటుంబాన్ని లెక్కచేయకుండా ఎన్నో కష్టాలకు ఇబ్బందులకు గురి అయి కూడా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం రిజర్వేషన్ కావాలని అటు బ్రిటిష్ వారితో ఇటు ఇండియన్ గవర్నమెంట్ తోని చర్చలు జరిపి రిజర్వేషన్ సాధించిన గొప్ప మేధావి. ఈ కార్యక్రమంలో దాసరి హరికృష్ణ, రత్నం రాజు, జైల్ సింగ్, పద్మ, సంధ్య, స్వామి, రాంబాబు,మహబూబాద్ జిల్లా బ్యూరో తరంగాలు విలేకరి అంబాల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘట్టుమైసమ్మ ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్




**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 14(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలో శ్రీ ఘట్టు మైసమ్మ ఉత్సవాలు సందర్భంగా సోమవారం రోజున ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అమ్మవారిని దర్శించుకునీ రాష్ట్ర,జిల్లా, మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. వీరివెంటా బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





**ఏప్రిల్ 14(తరంగాలు):** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి 2,3, వార్డ్ జమండ్లపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు రంగ రంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. ఈ వేడుకలు జమండ్లపల్లి అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు, యువజన సంఘం జూనియర్ నాయకులు ఆధ్వర్యంలో గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా మాజీ రెండో వార్డు కౌన్సిలర్ బండి ఇందిరా వెంకన్న గౌడ్, కొరివి లింగస్వామి, జుజ్జురి వెంకటస్వామి, రావుల యాకయ్య, అంబాల కృష్ణయ్య, అంబాల లక్ష్మయ్య, అంబాల గోవర్ధన్, అంబాల రాజయ్య, కుక్కమూడి వెంకన్న, అంబాల నరసింహారావు, అంబాల కుమార్, శనగరపు కుమార్, అంబాల బిక్షపతి, అంబాల శ్రీనివాస్, అంబాల ప్రశాంత్, అంబాల రాజ్ కుమార్, డాక్టర్ అంబాల విజయ్ కుమార్, డాక్టర్ అంబాల సిద్ధార్థ, డాక్టర్ అంబాల ఆకాంక్ష, అంబాల అఖిల, చెరుకుపల్లి లక్ష్మీనారాయణ, పోలప్పంగు సుధాకర్, చెరుకుపల్లి రాములు, మారగాని సురేష్, సన్నిల్లా ప్రసాద్, గొర్రె వెంకన్న, తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, అంబాల సాయికుమార్, పోలే పొంగు రాధాకృష్ణ, లేతకుల పవన్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం

**-వర్ధన్నపేటలో ఘనంగా అగ్నిమాపక కేంద్రశాఖ వారోత్సవాలు**

**-అగ్నిమాపక అమరుల ప్రతీకగా,ఏప్రిల్ 14 నుండి 20 వరకు కొనసాగనున్న వారోత్సవాలు**

**-అగ్నిమాపక వారోత్సవాల వాల్పోస్టర్ ను ఆవిష్కరించిన**

**-వర్ధన్నపేట అగ్నిమాపక అధికారి జయపాల్ రెడ్డి.**





**వర్ధన్నపేట ప్రతినిధి,ఏప్రిల్ 14, తరంగాలు:** అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరు అవ గాహన కలిగి ఉండాలని వర్ధన్నపేట అగ్నిమాపక కేంద్ర అధికారి జయపాల్ రెడ్డి అన్నారు. సోమవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అగ్నిమాపక శాఖ కార్యాలయం వద్ద అగ్నిమాపక వారోత్సవాల వాల్పోస్టర్ ను అగ్నిమాపక సిబ్బందితో కలిసి అగ్నిమాపక అధికారి జయపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట అగ్నిమాపక శాఖ అధికారి సి హెచ్ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన అగ్నిమాపక సేవల శాఖ ఆదేశానుసారం అన్ని జిల్లాలు,నియోజకవర్గాల, మండలాల పరిధిలోని అగ్నిమాపక కేంద్రాలలో ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబై విక్టోరియా డాక్ యార్డ్ లో ఒక నౌకకు అగ్ని ప్రమాదం సంభవించి విధి నిర్వహణలో అసువులు బాసిన 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది స్మారకర్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహిస్తున్నారని,కర్తవ్య నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక దళ సిబ్బందికి జోహార్లు అర్పించడం వారి ఆత్మ శాంతి చేకూరేలా ప్రార్థించడం అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులు చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అగ్ని మనకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుంది అనే మాట నిజమే కానీ దానిని ఉపయోగించడంలో మనం ఏమాత్రం పొరపాటు చేసిన అది మనకు ఎంతో ప్రమాదం కలిగిస్తుంది అనేది అక్షర సత్యం అని అన్నారు. ఒక చిన్న నిపురవ్వను అలక్ష్యం చేసిన అది మనకు అతి ఘోరమైన ప్రమాదం కలిగించవచ్చు ప్రాణనష్టం ఆస్తి నష్టం కలిగించవచ్చు దేశ సంపద ధ్వంసం కావచ్చు కాబట్టి అగ్ని విషయంలో ఏమాత్రం అజాగ్రత్త పనికిరాదని అన్నారు. నా స్టేషన్ పరిధిలోని మండలాలలో గ్రామాలలో అగ్ని నివారణపై అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యపరిచి, వారికి గృహాలలో ఏ ఏ సామాగ్రి ఏ టైం లో ఉపయోగించాలో క్లుప్తంగా వివరించి వారిని చైతన్యవంతులని చేయగలిగామన్నారు. దీని ఫలితమే 2019 నుండి వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో అగ్నిమాపక శాఖ ఏర్పడక ముందు ఏర్పడిన తరువాత నమోదైన కేసులు అందుకు నిదర్శనం అని అన్నారు. అగ్నిమాపక శాఖ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరులకి రెండు నిమిషాలు పాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రథమ అగ్నిమాపకుడు బి.రవీందర్, పి. దిలీప్ కుమార్, డ్రైవర్ ఆపరేటర్ యస్ కే యూసుఫ్ ,మహమ్మద్ రఫీ, అగ్నిమాపాకులు, కే దేవేందర్ రెడ్డి, డి అజ్మీర్ పాషా, కే గోపాల్, ఎం రామేష్, టీ. శ్రీకాంత్, పి నవీన్, హెచ్ జి, రఘు,గిరిబాబు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్


**-బిజేపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి**



**పాలేరు ఆర్సీ 14ఎప్రిల్ (తరంగాలు).** కూసుమంచి మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ 134 వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ప్రపంచంలో అత్యున్నత దృఢమైన రాజ్యాంగము తయారు చేసి, భారత దేశంను ప్రపంచ పటంలో అత్యంత శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దారు. భారతీయ జనతా పార్టీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, భారత దేశం ను అభివృద్ధి పథంలో నడుపుతుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ . బడుగు బలహీనవర్గాలకు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ వారి ఉన్నతికి తోడ్పాటు అందిస్తూ, ప్రతి పేదవారు ఎవరూ ఆకలితో అలమటించే విధంగా ఉండకూడదు అని ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నారు. అదేవిధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ను పకడ్బందీగా అమలు చేస్తూ, సమాజంలో అసమానతలు రూపుమాతున్నారు. కుల వర్గ నిర్మూలనకు అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయులు భారతరత్న అవార్డు అందుకున్న గొప్ప తత్వవేత్త మన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ,సోమవారం జయంతి సందర్భంగా ఆ మహనీయులు విగ్రహాన్ని కూసుమంచి సెంటర్ లో, నడిబొడ్డులో నెలకొల్పేందుకు నా వంతుగా ప్రయత్నం చేస్తాను. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వడ్డెంపూడి నరేష్, మంద చంద్రశేఖర్ గౌడ్, బద్దం వెంకటరెడ్డి, పిట్టల వేణు, ఆడేపు మధు, పట్టాభి ,తదితర నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.....

# తెలంగాణలో ప్రారంభమైన భూభారతి పోర్టల్






**కేసముద్రం,ఏప్రిల్ 14, (తరంగాలు)** హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి భూభారతి పోర్టల్‌ను ప్రారంభించారు. ప్రయోగాత్మకంగా 4 మండలాల్లో ఈ పోర్టల్‌ను అమలు చేయనున్నారు. మద్దూరు (నారాయణపేట జిల్లా), లింగంపేట (కామారెడ్డి), వెంకటాపూర్ (ములుగు), నేలకొండపల్లి (ఖమ్మం) మండలాలను ఎంపిక చేశారు. జూన్ 2 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రజల నుంచి అవసరమైన సూచనలు స్వీకరించి, తగు మార్పులు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే స్పందన మేరకు ఎప్పటికప్పుడు పోర్టల్‌ను అప్‌డేట్ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ప్రయోగాత్మకంగా 4 మండలాల్లో ఈ పోర్టల్‌ను అమలు చేయనున్నారు. ఇట్టి కార్యక్రమాన్ని కేసముద్రం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ,రైతు సంఘం నాయకులు హాజరై వీక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఏవో వెంకన్న, రాజేందర్, మరియు డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి రోడ్డు అతరిటి మెంబర్ రావుల మురళి, మార్కెట్ డైరెక్టర్ రమణారెడ్డి, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మిట్టగడుపుల యాకూబ్,రాజులపాటి మల్లయ్య, జాటోత్ రమేష్, రైతు సంఘం నాయకులు వెంకన్న, బానోత్ రూప్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు..









-వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహోన్నతుడు బిఆర్ అంబేద్కర్..

-ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

-ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత,టిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి,ఏప్రిల్ 14: తరంగాలు :**
బీఆర్ అంబేద్కర్ అందరివాడని, ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహోన్నతుడు బాబాసాహెబ్ అని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత,టిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలో శుభోదయం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధినేత, టిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం తిర్మలయాపల్లి, ఊకల్ గ్రామాలలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలో పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ఆ మహనీయుని విగ్రహాలకు పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డిమాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని అర్టికల్-3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు.రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపర్చిన హక్కులు, రిజర్వేషన్ల వల్లే బడుగు, బలహీన వర్గాల వారు ప్రజా ప్రతినిధులు అవుతున్నారని, ఉద్యోగావకాశాలు పొందుతు న్నారన్నారు. వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహోన్నతుడు బాబాసాహెబ్ అని కొనియాడారు. భారతదేశ ప్రథమ న్యాయ శాఖ మంత్రిగా, రాజ్యాంగ రచన సంఘం అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, పాక్స్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, యూత్ నాయకులు ఉబ్బని సింహాద్రి, ఐత జంపి,మండల పార్టీ ముఖ్య నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, పెరటి యాదవ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, చిల్వేర్ సాయి గౌడ్, గబ్బెడి యాదయ్య, ఎల్ల స్వామి, చిలువేరు సాయి గౌడ్, చెడుపాక కుమార్,చందు సతీష్, ఎండీ యూసఫ్,కిరణ్, సాయి కిరణ్, నేతవత్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ సంక్షేమ బోర్డును బలోపేతం చేయాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్

**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 14(తరంగాలు):**
భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును బలోపేతం చేసి సంక్షేమ పథకాలు కార్మికులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ముఖ్య నాయకుల సమావేశం కాలె మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును నేడు అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



సంక్షేమ బోర్డు ను నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతున్నారని దాన్ని కార్మికుల ఐక్యంగా ఉండి పోరాడి తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. ప్రమాదంలో మరణించిన కార్మికునికి 10 లక్షలు,సహజ మరణానికి 5 లక్షలు,50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుని 5000 పెన్షన్ ఇవ్వాలని, పెండ్లి,ప్రసూతి కానుకగా లక్ష రూపాయలు ఇవ్వాలని,మీ సేవలో తంబు విధానాన్ని రద్దుచేసి పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ ను వెంటనే విడుదల చేయాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏప్రిల్15వ తేదీన మోటకొండూరు మండల కేంద్రంలో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు,కుసుమని హరిచంద్ర, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కూరేళ్ల మచ్చగిరి,రైతు సంఘం జిల్లా కార్యదర్శి జక్క దయాకర్ రెడ్డి, మహిళా సమైక్య జిల్లా గౌరవ అధ్యక్షురాలు గుర్రం రాజమణి, సిపిఐ పట్టణ కార్యదర్శి సుల్తాన్ పూరషోత్తం,భవన నిర్మాణ సంఘం మండల అధ్యక్షులు నార్కెట్ పల్లి మచ్చగిరి,ప్రధాన కార్యదర్శి కాలే మల్లేష్, నాయకులు స్వామి,ఎండీ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కోనాపురం గ్రామంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ జయంతి వేడుకలు

**చెన్నారావుపేట ఏప్రిల్ 14 (తరంగాలు)**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలంలోని కోనాపురం గ్రామంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామానికి చెందిన యువకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, అధ్యాపకులు, సంఘ సంస్కర్త డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.యువకులు అంబేద్కర్ గొప్పతనం తెలుపుతూ: అంటరానితనం, కుల నిర్మూలన కోసం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటి కేంద్ర



న్యాయశాఖ మంత్రిగా విధులు నిర్వహించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కుల కోసం నిరంతరం పాటుపడ్డారు.రాజ్యాంగ నిర్మాణంలో ముఖ్యపాత్ర పోషించి సమాజంలో అన్ని వర్గాల ప్రజలందరికీ సమన్యాయం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ ఎడ్ల మంజుల-నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ కాసుల శోభ-తిరుమలేశ్, మాజీ వర్డ్ మెంబర్ చిలువేరు చిరంజీవి, పసునూటి అనిల్, జన్ను రవీందర్, మైదాం రాకేష్, చిలువేరు నగేష్, బుర్రి అనిల్, మైదాం రాజేష్, ఈసంపెల్లి సందీప్, విక్రమ్, ప్రభాస్, చిలువేరు ప్రవీణ్, నాగరాజు, జన్ను వంశీ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత జయంతి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 14 తరంగాలు:**
భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి కార్యక్రమం జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సాంస్కృతిక సారధి కళాకారులు, జర్నలిస్టు ప్రతినిధులతో కలిసి పి. రాజేంద్రప్రసాద్ డిపిఆర్ఓ పాల్గొన్నారు,

## డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి రాసిన రాజ్యాంగం యువతకు ఒక వరం

### వరంగల్ జిల్లా కౌన్సిల్ నెంబర్ దుంక దువ్వ రంజిత్ బిజెపి సీనియర్ నాయకుడు



**చెన్నారావుపేట ఏప్రిల్ 14 (తరంగాలు)**
చెన్నారావుపేట మండలంలోని బిజెపి కార్యాలయంలో దుంక దువ్వ రంజిత్ మాట్లాడుతూభారత రాజ్యాంగ నిర్మాత, అట్టడుగు వర్గాల భాగ్యవిధాత యావత్ జాతికి నిత్య స్ఫూర్తి ప్రధాత. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా చెన్నారావుపేట బీజేపీ మండలపార్టీకార్యాలయంలో అ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, బీజేపీ సీనియర్ నాయకుడు వనపర్తి మల్లయ్య, కీసరి సాంబరాజు, మురహరి విజయ్, కాటి హరీష్, పాల్తీయా ,శశిందర్, కరెడ్ల గణేష్, పడిదం హరికృష్ణ, కోరే రాకేశ్,బానోత్ సంతోష్, శివ, బానోత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎడ్ల వెంకటయ్య





**జఫర్గడ్ ప్రతినిధి,ఏప్రిల్ 14,(తరంగాలు):**
మండలంలోని రఘునాథపల్లి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుని ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పాల్గొనడం జరిగింది. అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేశారు తన కుటుంబాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి మన అంబేద్కర్ మనమందరం అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మర్రి సుధీర్ రెడ్డి,ఉపాధ్యక్షులు ఎడ్ల శ్రీను, మాజీ సర్పంచ్ కోల కృష్ణమూర్తి, రెడ్డి సంఘం అధ్యక్షులు బొమ్మినేని రాజిరెడ్డి, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ఎడ్ల సందీప్, మాజీ ఎంపీటీసీ ఎడ్ల వెంకటస్వామి, సీనియర్ నాయకులు గడ్డం రాజశేఖర్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్లు,ఎడ్ల రామచందర్, ఎడ్ల శేఖర్, ఎడ్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు

## కెవిపిఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 14 తరంగాలు:**
కుల వీక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు సాదుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష కార్యదర్శి చీపిరి యాకయ్య, దుడ్డేలా రామ్మూర్తి, సూర్ణపు సోమయ్య, భాను, సీతారాం నాయక్. రాజ మొగిలి, మందుల మహేందర్, గద్దపాటి సంతోష్, సర్వయ్య, శేషం ప్రశాంత్, చేపూరి గణేష్, మాదాసు రాజు, రాంబాబు. తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాలకు ఆదర్శనీయుడు డా. బీ.ఆర్ అంబేద్కర్

















**-విజ్ఞాన జ్యోతి యాత్రకు జనం నీరాజనం...**
**-హిందూ,ముస్లిం,క్రిస్టిన్ మతం అనే తేడా లేకుండా సబ్బండ వర్గాలతో కలిసి విజ్ఞాన ర్యాలీ...**
**-కళాకారులతో డప్పు కొడుతూ దరువు వేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.**

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 14,తరంగాలు:** సబ్బండ వర్గాలకు ఆదర్శనీయుడు డా. బీ.ఆర్ అంబేద్కర్ అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని వరంగల్ ఓ సిటీ సెంటర్ నుంచి ఎంజీఎం వరకు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ ఆధ్వర్యంలో సుమారు 600 బైక్ ల తో వరంగల్ ఎంజీఎం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించగా ఆ ర్యాలీని కలుపుకుంటూ ఎంజీఎం సెంటర్ నుంచి హనుమకొండ అంబేద్కర్ సెంటర్ వరకు సబ్బండవర్గాల ప్రజలు సుమారు 3000 మందితో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విజ్ఞాన జ్యోతి యాత్ర లో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు పాల్గొన్నారు.ఈ జ్ఞాన జ్యోతి యాత్రలో ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ నాయకులతో పాటు సబండవర్గాలు ఈ యాత్రలో దాదాపు 3000 మంది పాల్గొన్నారు. ఎంజీఎం సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జరిగిన యాత్రలో డప్పు కళాకారుల యాత్ర అట్టహాసంగా కొనసాగింది. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు విరామం లేకుండా కాలినడకన దాదాపు 4 గంటల పాటు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్రలో సబ్బండ వర్గాల ప్రజలు,అంబేద్కర్ అభిమానులు జై భీమ్ జై జై భీమ్ అనే నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. చివరగా అంబేద్కర్ సెంటర్ చేరుకొని బాబాసాహెబ్ అంబేద్కర్ కి సబండ వర్గాల నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంటి మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలకు, కష్టపడ్డ ప్రతి వ్యక్తికి పేరుపేరునా అభినందిస్తున్నట్లు తెలిపారు.రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని తెలియజేశారు.దళితులందరు మద్యం, మాంసాలకు దూరంగా ఉండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దీక్షను తీసుకొని మంచి మార్గంలో నడుస్తూ ఆయన చేసిన సేవలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.విజ్ఞాన జ్యోతి యాత్ర ప్రతి సంవత్సరం ఆనవాయితీగా కొనసాగుతుందని రాబోయే తరం దీన్ని ఆదర్శంగా తీసుకొని కొనసాగించాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఒక్క పిలుపుతో స్వచ్ఛందంగా విచ్చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విజ్ఞాన యాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్ పేరుపేరునా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ విజ్ఞానజ్యోతి ర్యాలీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, పిన్నింటి అనిల్ రావు, మన్నె బాబురావు, రామంచ ఐలయ్య, వర్ధన్నపేట మండల యూత్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్, ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ, డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాలు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## గజమాలతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

-కనువిని ఎరుగని రీతిలో నీలిమయం అయిపోయిన మానుకోట.
-కులాలకు అతీతంగా, మతాలకు అతీతంగా, పార్టీలకతీతంగా, పాల్గొన్న ప్రజలు.
-ఎమ్మార్పీఎస్, ఎల్ హెచ్ పి ఎస్,ముస్లిం సంఘం, డి ఎస్ ఎఫ్ ఐ, ఎం ఎస్ పి, ఎల్ ఎస్ ఓ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ ప్రదర్శనలో ముఖ్య అతిథిగా హాజరైన...... బహుజన మేధావి డాక్టర్ వివేక్





**మహబూబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 14 తరంగాలు:** ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్శులు గుగులోతు భీమా నాయక్, ముస్లిం సంఘం మాజీ వైస్ చైరన్ మహమ్మద్ ఫరీద్, డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు శాంతి కుమార్, సాయి కుమార్, సూర్య ప్రకాష్, శ్రీకాంత్, ఎమ్మెస్ పి పార్టీ రజియా, ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు శివవర్మ నాయక్, ఎమ్మార్పీఎస్, కత్తుల రేణుక, నేతలు దేవేందర్,నేతలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..అంబేద్కర్ విగ్రహానికి గజమాలతో, భారీ పూల వర్షం కురిపించిన డాక్టర్ వివేక్.వివేకానంద సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు డీజే చప్పులతో నృత్యాలతో అలరించిన సంఘాల నేతలు బహుజన రాజ్యధికారమే లక్ష్యం. కొనియాడారు.

## గంజాయిని పట్టుకున్న కురవి పోలీసులు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 14 తరంగాలు:** మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రం గుండాఆదివారం రాత్రి తరలిస్తున్న నిషేధిత 53 లక్షల విలువైన 106 కేజీల గంజాయి నీ పట్టుకున్న కురవి పోలీస్ లు.కురవి పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశంలో మహబూబాబాద్ డీఎస్పీ వివరాలను వెల్లడించారు.మండల కేంద్ర శివారు గుండా హైదరాబాద్ కి ఓ కారులో ఒరిస్సాకు చెందిన నలుగురు వ్యక్తులు గంజాయి తరలిస్తున్నారన్న పక్క సమాచారం మేరకు కారును వెంబడించి పట్టుకున్నామని తెలిపారు.కారులో 106 కేజీల గంజాయి నీ స్వాధీనం చేసుకున్నామని దీని విలువ సుమారు 53లక్షల 28 వేల రూపాయలు ఉంటుందని పేర్కొన్నారు. గంజాయిని తరలిస్తున్న నలుగురు వ్యక్తులను పట్టుకొని అరెస్ట్ చేసి ఓ వాహనాన్ని 05 సెల్ ఫోన్స్ లు సీజ్ చేసినట్టు డీఎస్పీ తెలిపారు.కురవి పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఐపీఎస్, డి.ఎస్.పి తిరుపతి రావు అభినందించారు.

# పేదల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్





వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు







**వర్ధన్నపేట ప్రతినిధి, ఏప్రిల్ 14, తరంగాలు :** పేద ప్రజల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో పీడిత వర్గాల ఆశాజ్యోతి, దేశంలో అందరూ సమానమంటూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన భారతరత్న డా’ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని గ్రామంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి ఇల్లంద బస్టాండ్ వరకు భారీ ర్యాలీగా విచ్చేసి అంబెడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని 50 మంది విద్యార్థులకు బుక్స్,పెన్నులను అందజేసి అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ ఉన్నత చదువులు చదవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు,మార్కెట్ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య, పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజీ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మాజీ జెడ్పిటిసి కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఎస్.సి సెల్ జిల్లా అధ్యక్షుడు తుల్లా రవి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భానుప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జోగుల సంపత్, ఉపాధ్యక్షుడు మైదం వెంకటేష్, యూత్ సభ్యుల రాజశేఖర్, శ్రీకాంత్, అశోక్, పర్షి, కృష్ణమూర్తి,రాజేష్, సంతోష్, రమేష్,రాకేష్, కార్తీక్, ప్రశాంత్, శ్రీకాంత్,సాయి తదితరులు పాల్గొన్నారు.